R. No. M 3152.

Estd. 1930.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

"The Congress Stands for Democratic Kisan Muzdoor, Praja Raj"

-Mahatma Gandhi

"రైతు కూలీ ప్రజారాజ్యమే కాంగ్రెసు ఆశయం"

—మహాత్మా గాంధీ

సంపుటం 17 సంచిక 5 | శుక్రవారం - 1-2-46 - నెల్లూరు. | వెల 0—1—6.

# * ఎలెక్షన్ కబుర్లు *

—ఎలెక్షన్‌వాలా.

అస్సాంలో మొత్తం 108 సీట్లు. 47 జనరల్ సీట్లు, 11 హరిజనసీట్లు కాంగ్రెసు కెదక్కినవి. ఇంకా జాతీయముస్లిములు గెలిచారు అందువలన అస్సాము లో న్యాయంగ కాంగ్రెసు మంత్రివర్గము ఏర్పడుతుంది మంత్రివర్గ స్థాపనవిషయమై కాంగ్రెసు అధ్యక్షుల ఆజాద్ త్వరలో అస్సాము పోబోతున్నారు. బార్డోలాయి కాంగ్రెసుపార్టీ నాయకుడు కావచ్చును. జాతీయ ముస్లీంలు ముగ్గురుగెలిచారు కాబట్టి మంత్రివర్గము లో మహమ్మదీయులకుకూడ స్థానంలభించవచ్చును.

సింధులో పోటీచేసిన అన్నిస్థానాలలోను కాంగ్రెసు విజయంపొందింది. యిప్పటికి సాధారణనియోజకవర్గాల 18 స్థానాలు యిద్దరు స్వతంత్రఅభ్యర్థులు గెలిచారు. వీరిద్దరు కాంగ్రెసుపై అభిమానము కల్గిన వారే. యింకా రెండు సాధారణ నియోజకవర్గాలలో కూడ కాంగ్రెసు అభ్యర్థులు గెలవవచ్చును. యిప్పటికి ముస్లింలీగుకు 11, సయ్యద్‌పార్టీకి 4 ఆజాద్ ముస్లింలు 4 గురు గెలిచారు.

అల్లాబక్ష్ తమ్ముడు మౌలాబక్ష్ ముస్లింలీగు అభ్యర్థిని ఓడించారు. యింకా 15 ముస్లిం 2 సాధారణ నియోజకవర్గాల ఫలితాలు తేలాలి. ముగ్గురు యూరోపియనులు గెలిచారు. మొత్తం 60 సీట్లకు గాను సయ్యద్‌పార్టీ, ఆజాద్ ముస్లింలు, కాంగ్రెసు వారుకలసి 32 దాకా వచ్చారు. అందువలన ఇక్కడ ముస్లింలీగేతర సంయుక్త మంత్రివర్గము రావడానికి అవకాశాలున్నాయి. ఆజాద్ సింధుకుకూడ వెళ్ళబోవుచున్నారు.

పంజాబు: యింకా యిక్కడి ఫలితాలు తేలలేదు అకాలీలు, కమ్యూనిస్టులు, లీగర్లుకలసి సంయుక్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయాలని మంతనాలు జరుపుతున్నారు. ఏమైనా ఆరాష్ట్రంలో ఏఒక్కపార్టీ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయలేదు. అకాలీలు కోర్కెలు న్యాయంగా గుర్తిస్తే పాకిస్తాన్‌కు ఏమాత్రం ఒప్పుకోరేదు కాబట్టి యూనియనిస్టులు, కాంగ్రెసుతోనే కలసె దానికి హెచ్చు అవకాశాలున్నాయి.

ఢిల్లీలో సమావేశమైన కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు అన్నిరాష్ట్రాలలోను మంత్రివర్గం స్థాపన చేయవలయునని నిర్ణయానికివచ్చారు. ఢిల్లీ సమావేశంలో ముస్లిం మెజారిటీ రాష్ట్రములలో లీగేతర సంయుక్త మంత్రివర్గములను యేర్పరుచుటకు నిర్ణయించు కొన్నారు.

మద్రాసు రాష్ట్రమున పాత హరిజన అభ్యర్థులనే పార్లమెంటరీబోర్డు సెలక్టుచేసినారు. కేంద్ర పార్లమెంటరీబోర్డువారి ఒప్పుదలవచ్చింది. 28 వ తేది అన్నిచోట్ల నామినేషనులు వేసినారు.

ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ఫిబ్రవరి 6 తేది.

## మహాత్మునికి రైతుల కానుక

అఖిలభారత కిసాన్‌కాంగ్రెస్, ఆంధ్ర తమిళ కిసాన్ కాంగ్రెసుల తరఫున స్వతంత్ర దినంనాడు యన్. వి. ఆర్. నాయుడు, గొల్లపాటి వెంకటసుబ్బయ్య, బాలిరెడ్డి, ఓబులరెడ్డి, వేణుగోపాలరెడ్డి గార్లు కలుసుకొని స్వాగతపత్రము, రు 1800 లు హరిజననిధికి కానుకలు సమర్పించుకున్నారు. యింతకుముందు రు 1116 లు యిచ్చారు రైతాంగం తరఫున.

## మద్రాసులో మహాత్ముడు

మద్రాసులో హిందీ రజతోత్సవాలతో పట్టణం జాతీయనగరంగ మారిపోయి ప్రార్థనలకు ప్రతిదినానికి జనులు హెచ్చుఅవుతున్నారు. రైతుల రాయబారం, విద్యార్థులు, యిటు నిర్మాణ కార్యక్రమంలో పనిచేస్తున్న సేవకులు, కాంగ్రెసువారు యావన్మంది మద్రాసులోనే యీవారంనుండి మకాంవేశారు. ఆయా సంఘాలు ఏ కార్యక్రమాలు అనుసరించవలసినది; దేశంలో జరుగుతున్న సంఘటనలు అన్ని విషయాలు నాయకులు సేవకులు కలసి చర్చించి గాంధీజీసలహాలు పొందారు. యిక మనరాష్ట్రంలో అన్ని వైపుల ప్రజాసేవకు పర్వాలేదు అనిపిస్తుంది. బ్రిటిష్ పార్లమెంటరీ రాయబారవర్గంవారుగూడా మహాత్ముజీ మద్రాసులోనే కలుసుకున్నారు. మద్రాసు నగరమే వార్ధా ఆశ్రమంగా మారిపోయింది. గ్రామీణ నాగరికతనే అందరు అలవర్చుకోవలసినదని యిచ్చినసందేశం, అహింసపైన అచంచలమైన విశ్వాసముతో మన రాష్ట్రప్రజలకుకూడ అహింసపైవిశ్వాసం కుదిర్చారు. మద్రాసులో మహాత్ముని రాకవలనలు ముందుగాని అన్నివిషయాలలోను చూడలేము. మద్రాసు నగరమంతా మహాత్మునికిసంబంధించిన వార్తలతో ప్రోగుతుంది. బజార్లన్నీ జనులు గుంపులు మనుషులతోను. దుకాణాలన్నీ త్రివర్ణపతాకాలతోను నిండియున్నవి.

## విడుదల

బర్మా జాతీయ నాయకుడు యూసా యుగంధారి సెన్ట్రజాక్యాంపునుండి విడుదలచేయబడినారు. వీరు 1942 సంవత్సరం పెరల్ హార్బర్ దాడి సందర్భాన జపానువారితో సంబంధాలున్నాయనే కారణంతో అరెస్టుచేయబడినారు.

## అరుణా అసఫాలీ

మూడుసంవత్సరాలనుండి ప్రభుత్వానికి చిక్కక జాతీయ సేవచేస్తున్న అరుణా అసఫాలీపై వారంటు ఇండియా ప్రభుత్వం రద్దుచేసింది.

## ఆంధ్రదేశంలో యేటా ఒకగాలివాన.

గత నలభై యేండ్ల కాలంలో ఆంధ్రదేశంలో మొత్తం 40 గాలివానలు సంభవించాయి. ఆదేకాలంలో బంగాళా ఖాతములో 18 సార్లు మద్రాస్‌కు దక్షిణతీరంలో 22 సార్లు గాలివానలు వచ్చినవి.

దీన్నివారించుకొనేమార్గం లేదా!

సముద్రతీరం పొడుగున ఒక మైలు వెడల్పున సరుకుతోటలు వేసినట్లయితే, గాలివాన నెమ్మదిగా తగ్గుతుంది. పంట చెరుకుగూడ లభించుకుంది అంటూంది వ్యవసాయశాఖ. ప్రత్యక్షనిదర్శనం కావాలంటే బీరాల ప్రాంతంలో జాగర్లమూడి కుప్పుస్వామిగారి అనుభవము చూడవచ్చును.

## "భారత స్వాతంత్ర్యానికి తేదీ చెప్పలేను"

### శాసనసభాసభ్యుల సహాయానికి వైస్రాయి విజ్ఞప్తి

28 తేది కేంద్రశాసనసభలో లార్డువేవెల్ ఉపన్యసించారు.

ఆశ్చర్యకరమైనదేమీ క్రొత్త ప్రకటనలేవీ నేను చేయబోవడంలేదు. ప్రజాపరిషత్తులను సాధ్యమైనంత త్వరలో సమావేశపరచడానికి బ్రిటిష్ ప్రభుత్వం దృఢనిశ్చయంతో కలదని మీకు చెప్పకోరుచున్నాను.

యీ పరిషత్తులు, కొత్తకేంద్రకార్యవర్గము ఏవిధముగా ఏర్పాటుకాగలదో నేనిప్పుడు చెప్పలేను. భారతదేశస్వాతంత్ర్యం పొందడానికి తగుచర్యలు ఎప్పుడు తీసుకోబడతవో తేదీలు నేనిప్పుడు చెప్పలేను. కాని ఢిల్లీలోను, లండనులోను భారతసమస్యా పరిష్కారం సత్వరమే జరగాలని భావించబడుతున్నదని మాత్రము చెప్పగలను"

మీలో కొంతమంది ప్రతిపక్షంలోను, వీలైనన్ని సార్లు ప్రభుత్వాన్ని ఓడించాలని తలంచవచ్చును. ఇదే మీ రాజకీయబాధ్యత అయినట్లయితే నేను మీకు చెప్పేదేమిలేదు. కాని దేశానికి మేలుచేకూర్చే శాసనాలుచేయడంలో విలంబన జరపడం ప్రమాదదృష్టికాగలదని నేను భావించవచ్చును. అది నిర్ణయం చేయవలసినది మీరు.

గొప్ప రాజ్యాంగ మార్పులన్నింటిలోను వివిధ పక్షాలు సహృదయంతో పరస్పర విశ్వాసంతో వ్యవహరిస్తేనే విజయం పొందగలము.

వైస్రాయి ఉపన్యాసానికి కాంగ్రెసు, అకాలీపార్టీ సభ్యులు హాజరుకాలేదు. మహమ్మదాలీ జిన్నా వైస్రాయి ఉపన్యాసం ప్రారంభించేసమయంలో శాసనసభకు వచ్చారు. అసెంబ్లీ స్పీకర్ మవలంకర్ గాంధిదోపి తెల్లనిషేర్వానితో వున్నారు.

### ప్రభుత్వానికి మూడో పరాజయం

కేంద్ర శాసనసభలో ట్రిబ్యూనల్స్ ఒడంబడిక పరిశీలించుటకు కమిటీని వేయాలని కాంగ్రెసు సవరణ ఓటింగుకురాకుండానే వ్యాసయింది. ప్రభుత్వ చర్యపై నిరసనతెలిపే సవరణ అధ్యక్షుని కాస్టింగు ఓటుతో నెగ్గింది.

### వైస్రాయి ఉపన్యాసంపై అసఫాలి విమర్శ

"సహృదయానికి విజ్ఞప్తిచేశారు. సహృదయముతో మంచి కార్యములుకూడ ఉండాలి. మంచికి వాగ్దానాలు చాలవు. చేతలుకూడ వెంటనే జరగాలి. ప్రస్తుత పరిస్థితులలో భారతదేశము స్వతంత్రముగనుండుట ప్రపంచశాంతికి అవసరం. ఆలస్యానికి తావులేదు. సామ్రాజ్యవాద దేశముల పీడనమునుండి విముక్తమైనట్టియు, సుస్థిరమైనట్టియు ప్రపంచ వ్యవస్థ యొక్క త్వరగ మనము యేర్పరుప గలిగితే అంతమేలు. సంకల్పమున్నపుడు ఒకమార్గముకూడ కనబడునని రాష్ట్రపతిగారి మాటలతో నేనేకీభవించుచున్నాను భారతస్వాతంత్ర్యనిర్ణీత తేదీ నిర్ణయించుట వివేకముకాదని వేవెల్ చెప్పారు. తేదీ నిర్ణయించ కుండ వదలివేసినయెడల దేశములో ఆవేశం చిక్కుపడుచున్నది. ప్రస్తుత పరిణామానికే భంగము కలుగవచ్చును"

### ఆచార్య కృపాలనీ

"కొత్తితిరి ఆశ్చర్యకరమైనది. కాని దానిపై వ్యాఖ్యానం అవసరంలేదు. కొత్తగనే పునశ్చరణ చేసినందుకు వైస్రాయికి వందనాలు అర్పించవచ్చును. వారిస్నేహితులను పోషించుకోవడం వారి వియుంతృత్వపోరాటం మెచ్చుకోవడమే"

*

భారతకాంగ్రెసు కార్యదర్శి కృపాలనీ కాంగ్రెసులో బృందాల విషయమై చెబుతూ "ప్రప్రథమంగా కాంగ్రెసు క్రమశిక్షణబద్ధులుగనుండి, కాంగ్రెసేతరమైన ఆశయాలు కాకుండా కాంగ్రెసులో బృందాలుండవచ్చును. స్వాతంత్ర్యం, సంపాదనామార్గాలకు సంబంధించినవరకు కాంగ్రెసే కాకుండ భారతజాతి మొత్తం ఏకంగ నడవాలి"

అదరాడీ! భలేరాడీ!!

బందరు శ్రీ జగన్నాథ నాట్యమండలివారి

రంగూన్ రౌడీ

నెల్లూరు టవున్‌హాల్లో 9-2-46 రాత్రి 10 గం॥ కు

నటీనటకులంతా సుప్రసిద్ధ ముఖ్యులు ఆంధ్ర ప్రేక్షకులు అభిమానించినవారు:

| | | |
|---|---|---|
| రౌడీ | .... | టి. కనకయ్య బి. ఏ. |
| అన్నపూర్ణ | .... | రత్నమాల (గానకోకిల) |
| ప్రభావతి | .... | మిస్. లక్ష్మి (స్టేజీక్వీన్) |
| రాధ | ... | పుష్పవతి (మెడలిస్టు) |
| గిరి | ... | మిస్. మారుతి |

రేట్లు పన్నుతో: రు. 3-12-0, 2-6-0, 1-3-0, 0-13-0, 0-6-6.

**TONSINOL**
For Tonsils

టాన్సిల్సుకు ఆపరేషను అవసరం లేదంటే, ఆపరేషను చేయించుకొని ప్రాణాలకే ప్రమాదం తెచ్చుకోవడం దేనికి?
అపరిమితమైన బాధలకు గురికావడం దేనికి?
నిరపాయకరమైన మా "టాన్సినాల్" పూచ మోగిస్తే గొంతు కండల బాధ పూర్తిగా తగ్గిపోతుంది. 8000 కేసులకు పైగా ఇన్నటికి నయమైనాయి.
"టాన్సినాల్" అన్ని మందులషాపుల్లోను లభిస్తుంది. 40 రోజులకు రు. 9/-; 20 రోజులకు రు. 5/-. వి. పి. ఛార్జీలు 0-14-0 ప్రత్యేకం.
టాన్సినాల్ లెబరేటరీ
53, గోవిందప్పనాయకన్‌వీధి, జి. టి. మదరాసు

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు ఆమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) నరసపేట - నెల్లూరు.

సాకరియా సుగంధ వక్కపొడి
Sakaria SCENTED NUT POWDER
దుర్వాసన పోగొట్టును. జీర్ణశక్తినిచ్చును.
—)అందరునువాడుడు(—
నిర్మాతలు :
దిసాకరియా పెర్ ఫ్యూమరీడిపో,
201 గిడ్డంగివీధి-నెల్లూరు.
దక్షిణయిండియా సోల్‌ఏజంట్లు :
పాపులర్ ప్రాడక్ట్సు కంపెనీ,
18, నారాయణమొదలివీధి, జి. టి. మద్రాస్.

సుధాచంద్రిక.
"అన్ని శగలను అద్భుతముగ తగ్గించును"
అన్నిచోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

# ఆసేతు హిమాచలపర్యంతం

నేతాజీ చిరంజీవిగ వర్ధిల్లు! యిది 23 తేదీ భారత ప్రజానీకంపు మాటలు. దావ్యవాయువు, తుపాకులు, యివి సామ్రాజ్యవాదకానుకలు బొంబాయిపట్టణంలో. యీ ప్రయోగాలతో అణిగిపోని భారతప్రజానీకం తన జాతీయాభిమానాన్ని దిగ్విజీకృతోత్సాహంతో, స్వతంత్రదినాన వెల్లడిచేసింది. బొంబాయిలో 23 రి చావులు కన్నీ పకార్చని భారతీయుడు లేడు. ఒకవైపు పార్లమెంటరీ రాయబారాలు. యింకోవైపు తుపాకి కాల్పులు! యీ మామూలుధోరణి భారత ప్రజలకు అల్వాటే. యీసారి స్వాతంత్రదినోత్సవం జరిగినంతగ యెన్నడుజరగలేదు. దీనికి కారణం 'చచ్చినవారికి బ్రతికినవారికి ఎంత తేడావున్నదో దాసులకు స్వతంత్రులకు అంతటి భేదమున్నదనే' ఆజాద్‌గారి మాటల భారతప్రజానీకం గ్రహించుకోవటమే.

### క్విట్ ఆసియా - జైహింద్

"జైహింద్" యీ మాటలు గాంధీనోటనేగాక అసెంబ్లీ భవనంలోకూడ మ్రోగినవి కాంగ్రెసు అభ్యర్థి మవలంకర్ గెలుపునాటి మాటలివి. సరిగా వారంరోజులు పూర్తికాలేదు. ప్రభుత్వానికి రెండు పరాజయాలు. ముస్లింలీగు, ప్రభుత్వం ఏకమై అభ్యర్థిని నిలబెట్టారు. ఓడిపోయారు. ప్రభుత్వపక్షముడు బెంగాల్ కుట్రచేసారు. పాపం పారలేదు. అధికారప్రియుల మధ్యనైతే కుట్రలుసాగుతాయి. ప్రజాప్రతినిధులు. సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ విప్లవ ధోరణి గల్గిన వారిమధ్యనా వీరి పడపే రాజకీయ కుట్రలుసాగేది. ఇండోనేషియాలో స్వతంత్ర ఉద్యమాన్ని అణచుటకు భారత సైనికులను ఉపయోగించడం, భారతదేశపు జైళ్లలో స్వతంత్రవీరులు ఇంకా మ్రగ్గడం యీ రెండువిషయాలపై ప్రభుత్వముమీద అభిశంసన తీర్మానములు ఓటుకు రాకుండానే ఏకగ్రీవంగా గెల్చాయి. యీ సందర్భములోనే అన్ని పతితదేశాలకు కనబడేటట్లు కాంగ్రెసుపార్టీవారు "Quit Asia" నినాదానికి రూపమిచ్చినకీర్తి మన రైతు రంగాకే దక్కడం ఆంధ్రులఅదృష్టం.

### కాంగ్రెస్ అభ్యర్థులు

మద్రాసులో గాంధీజీ నలహాలనైన హరిజనఅభ్యర్థుల సెలెక్షను పూర్తిచేసుకొని సాధారణ నియోజక వర్గాల అభ్యర్థుల నిర్ణయానికి విచారణకొరకై ఆంధ్రజిల్లాలలో సంచారం చేసేందుకై బయలుదేరింది ఆంధ్రకాంగ్రెసు పార్లమెంటరీబోర్డు. రిజర్వుడ్‌ కే రాయలసీమ సంచారంపూర్తి అయింది. యీనాటి ఎన్నికల్లప్రణాళికలో రైతుల, కూలీలసమస్యలు పూర్తిగ పరిష్కరించబడగలవని వాగ్దానమిచ్చారు! జమీన్ విధానాన్ని పూర్తిగ రద్దుచేస్తామన్నారు. చేనేతపరిశ్రమల మిల్లులపోటీనుండి రక్షిస్తామన్నారు. ఎన్ని వాగ్దానములు చేసినప్పటికీ ఆయా వర్గాలమధ్యనుండి మనుష్యులు. ప్రత్యేకంగ ఆ వర్గప్రజలకై ఎన్నాళ్ళనుండియో సేవచేస్తున్నవారిని మనం శాసనసభల కెంచుకోకపోతే ఆయాసమస్యలు పూర్తిగ అర్థమవడం కష్టం. ఎన్నో విషయాలపై ఆలోచించవలసినవారికి క్రమశేకుండా ప్రత్యేకసమస్యలు తెలిసిన కొంత మంది వుండడం అవసరం. యీలాంటివారు ఆయా జిల్లాలలో పార్లమెంటరీ బోర్డుకు దరఖాస్తులు పెట్టుకొన్నారు. (గౌతులచ్చన్న, సూర్యనారాయణరెడ్డి, పుంజరి కాశిహరి, పేటదాసయ్య, ధారకేసి, వ్రగడకోటయ్య, బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, నెల్లూరు(పాకాల) వెంకట్రామానాయుడు, తిమ్మారెడ్డిగారలు) వీరంతా అన్నివిధాల శాసనసభలలో వుండవలసినవారు. కాంగ్రెసు ఉద్యమారెన్నిటిలోనో పాల్గొన్నారు. ప్రత్యేకంగా రైతు, చేనేత ఉద్యమం పుట్టిననాటినుండి రైతు సమస్యలపై పనిచేస్తున్నారు. జమీందారీ వ్యతిరేక పోరాటాలనునడిపి, జమీన్ రైతులమధ్య జాతీయ విప్లవధోరణి కల్గించి ప్రజలందరిని కాంగ్రెసు పతాకక్రింద సమీకరిస్తు, కాంగ్రెసుకు అఖండబలాన్ని చేకూరుస్తున్న సేవకులు, మరి ప్రజానాయకులు. ప్రజలమధ్య వీరందరికి ఎంతో బలమున్నది. వీరిని సెలక్టు చేయవలసినదని ఎన్నోవిజ్ఞప్తులు వస్తున్నాయి. వీరిని మనంఎన్నుకొన్న, ప్రత్యర్థులు పోటీ చేయడానికికూడ సహసించలేరు. కాన గుర్తించుకొని కనీసం యీ పదిమంది రైతుకూలీ చేనేతవారికి సంబంధించిన సేవకులను, నాయకులను సెలక్టు చేయడం ఎంతైన అవసరంగవుంటుంది.

### సాగుచేసేవారిది భూమి.

రైతులు. అంటే సాగుచేసేవారిదే భూమి. నిర్మాణకార్యక్రమ ప్రచారకులు రైతులమధ్య వారిహక్కులు, విధులను ప్రచారంచేయాలి. తద్వారా వారిహక్కులను సాధించుకొనే ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందచేయాలి. —మద్రాసులో గాంధిజీ.

వైద్యం:

### స్వస్థవృత్తము

పులుగుచంద్ల నరసింహశాస్త్రిగారు,
ఆయుర్వేదాచార్య.

1. వేదువుల్లలో 'వేము' శ్రేష్ఠమగును
వగరుబుడకలలో 'ఆంధ్ర' వానికెక్కు-
కారములలోన 'కానుగ' ప్రాయి మొదలు
వానిచుండుడు తరచు వండయును వీః॥
2. అమరు ఉక్కు పదార్థంతో బలపోసు
మాపిడే నారోగ్యమావహిల్లు.
వదన సౌగంధ్యంబు వరలును దంత్రిచే
గడిమిపుల్లల దంతకాంతిమేధ.
వైర్యంబుకల్గు, ఖదిరకాష్ఠముల స్పృహ
మధురత్వసి యెసంగు, మరియు జంప
కముచేత వాక్పటుత్వము శ్రీవదేంద్రియ
దార్ఢ్యంబు నందిచ్చు. దాడిమంబు
కొదిశపాం, మద్ది, పుడుకలచే మంచి
నియమ దేహకాంతి నెలపుకొనును
ఉత్తరేణియందు నొప్పును చూర్వోక్త
సకలవిధములైన సద్గుణములు॥
3. ఇక్లై దీర్ఘాయురారోగ్యమిచ్చి కీర్తి
సుఖగతులుచ్చి ధైర్యమన్నద్ధితోను
నై, పరా లక్ష్మమనంబుచైన, "తుమ్మ"
"వేప" మొదలగునవి శ్రేష్ఠవేళలకలవు

# సంపాదక లేఖలు

ఈ శీర్షికక్రింద వివిధ ప్రజాసమస్యలపై ప్రజాదృష్టి కేంద్రీకరణకు చిన్నలేఖలు ప్రచురించుతాము. లేఖకుల అభిప్రాయములన్నీ జమీన్‌రైతు పత్రిక అభిప్రాయాలై వుండ నవసరంలేదు. లేఖకుల అభిప్రాయాలకు లేఖకులే బాధ్యులు. —సం, జ రై.

### మంతెన వెంకటరాజుగారికి.

"కాంగ్రెసే ప్రజలు, ప్రజలే కాంగ్రెస్." అనే సూత్రము అమలు జరగాలంటే రాష్ట్రీ జిల్లా కమిటీలు పవిత్రముగాను, ప్రజాస్వామిక ధోరణిలో యిదుగ్గాను పనిచేస్తువుండాలి. కాంగ్రెస్ నిర్మాణములో ముఖ్యమైన గుంటూరుజిల్లాకాంగ్రెసుకు మీరు అధ్యక్షులుగా 5 సంవత్సరములక్రితం యెట్లు యెన్నుకోనబడినది మీకుతెలుసు, లోకానికితెలుసు. ఆవిషయము యిక్కడ చెప్పతలచుకోలేదు. ప్రజలలో మీకెంత విలువవున్నదో, ప్రజలమధ్య తిరుగుతున్న మాలాంటి వాళ్ళకు తెలుసు. కాంగ్రెస్ ప్రచారకులమైన మేము మీరు కాంగ్రెస్‌పేరిట ఆకుపుతున్న అవిచారములను యెదుర్కొనుటకు యెంతబాధపడుతున్నామో ప్రజలమధ్యకు మీరుకూడవస్తే తెలుస్తుంది. యిటు ప్రజలనుండియేగాక. క్రొత్తగా కాంగ్రెసులోకివస్తున్న యువకసర్కార్లయందు మీరు ప్రవర్తిస్తున్న ధోరణి యేమాత్రం ఉత్సాహపరచకపోగా నిరుత్సాహపరుస్తున్నది యిది వాస్తవమైన విషయము.

మచ్చుకు రెండు మూడు ఉదాహరణములు చూపెదను.

1. 42 ఆగష్టునెలలో మీపైన ఒక క్రిమినలుకేసు వున్నట్లు, అది తీసివేయుటకు 'లంచముగా' ఆంధ్ర నర్కారు వారికి. ఐ. డి. లకు యిచ్చారని ప్రజలు అనుకొనుచున్నారు

2. ప్రతిబక్క-రిని కాంగ్రెసు సభ్యులుగా చేయుటకు. పర్మిట్లపూనుకొని సభ్యత్వపు పుస్తకములు యివ్వమని మిమ్ములనడుగగా. అప్పుడు కాలేదని కొన్నాళ్లు, ముద్రించేయలేదని కొన్నాళ్లు గడిపినారు. యీకాలంలో మీసహచరులకు యిస్తూనేవున్నారు.

3. సభ్యత్వము 15 తేదికి ఆఖరైవుండగా, మీ నాయకత్వాన్ని నిలుపుకొనేందుకు, గడువుదాటిన తరువాత పెద్దతాలూకాలలో కాంగ్రెసు సభ్యులను చేర్పించినారు ఈలాంటి దొంగచర్యలు కాంగ్రెసు సాంప్రదాయాలకే విరుద్ధం. దీనివలన మీరు వ్యక్తిగతముగా అన్నివిధాలా గౌరవపడవచ్చును. కాని మీరు కాంగ్రెసును దేశద్రోహమందాలో నడిపిస్తున్నారనక తప్పదు. మీరు కాంగ్రెసు సేవకులైనచో యీనాటి ప్రజాభిప్రాయము ప్రకారము, వెంటనే మీపదవికి రాజీనామా ఇవ్వడమేగాకుండా కాంగ్రెసునుండి మీరు విరమించుకొని, మీ పురరపోవటం వేరేవ్యక్తి అవలంబించటం మంచిదని ఈజిల్లా ప్రజలందరి ఏకాభిప్రాయమని చెప్పుటకు నేను వెనుదీయను. అయితే మీరిలాంటి మంచికార్యము చేస్తారనేనమ్మకం లేదు. గాని, ప్రజలభిప్రాయాన్ని బహిరంగముగా మీకు తెలియపర్చుటకు కాంగ్రెసు సేవకుడనైనా నిరగనుక యీచిన్నసలహా యివ్వపూనుకున్నాను.

కోగంటి చంద్రయ్య. కార్యదర్శి
తెనాలితాలూకా యువజనకాంగ్రెస్.

### దామరమడుగు గ్రామ రైతులు బోసుపీడుల సహాయార్థము ఇచ్చిన విరాళాలు.

వానకా వెంకురెడ్డి 10 రూ, మనిమాల బలరామిరెడ్డి 10 రూ, అవసాల శంకరరెడ్డి 10 రూ, బొమ్మ నరసారెడ్డి 5 రూ, వానకా రాఘవరెడ్డి 5 రూ, చింతలపల్లి శేషారెడ్డి 5 రూ, కృష్ణారెడ్డి జంరామరెడ్డి 5 రూ, ఇంచూరు వెంకురెడ్డి 5 రూ, సోమారెడ్డి కోటారెడ్డి 5 రూ, కోడంరెడ్డి వెంకురెడ్డి 3 రూ, సోమారెడ్డి వీరారెడ్డి 2 రూ, కొండా వెంకారెడ్డి 2 రూ, అక్కు రమణారెడ్డి 3 రూ, సోమారెడ్డి పెద్దవెంకురెడ్డి 2 రూ, పెద్దిరాజు భుజంగరావు 5 రూ, అల్లూరు మహాదేవయ్య 2 రూ, మొత్తం 79 రూ.

ఎస్. వి. రమణారెడ్డి. ఎస్. చిన్నవీరారెడ్డిగార్ల ద్వారా దామరమడుగులో వసూలైంది.



బయోటోనా
మీ బిడ్డల ఆరోగ్యము, బలము నభివృద్ధిచేయుటకు యిది మంచి టానిక్. మంచి పలువరుస యేర్పడి బిడ్డలు ముద్దుగానుందురు.
రాయ్ & కో., బొంబాయి 2.
ROY & CO BOMBAY.2

కల్పాశ్రమము - నెల్లూరు

మహాత్రిఫలాది తైలము
శిరస్సోటలు, నిద్రాభంగము, శిరోభ్రమ, మనోదౌర్బల్యములకు
స్టాకిస్టు— సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,
ట్రంకురోడ్డు — నెల్లూరు.

మూర్తి స్టోరు
ట్రంకురోడ్డు : : నెల్లూరు
మావద్ద నాగరికమైన అన్ని రకముల మిల్లు, నేతబట్టలు గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు దొరకును.

గృహపరిశ్రమలు—

# స్వరాజ్యశక్తుల దివ్యాస్త్రం

—కొసరాజు

యుద్ధం జరుగుతున్నన్నాళ్లు యుద్ధానంతరం రాజకీయంగా స్వాతంత్ర్యమిస్తామని వాగ్దానాలు యిస్తూవచ్చారు. యుద్ధానంతరం భారతదేశంలో పారిశ్రామికంగా అభివృద్ధిచేసి తద్వారా ఆర్థికంగా భారతదేశాన్ని అభివృద్ధిలోకి తీసుకుపోయేదానికి మార్గాలు అన్వేషించి ఆచరణలో పెట్టదామన్నారు పరిపాలకులు. యుద్ధమైపోయింది. పైమాటలను మనం నమ్మకుంటానే యుద్ధకాలంలో స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొందాము, కరువుకాటకాలు రాకుండా భారతదేశాన్ని కాపాడుకుందామని భారతీయకాంగ్రెసు నాయకత్వాన బ్రహ్మాండమైన విప్లవాన్ని నడిపాము కాని యుద్ధమైపోయింది. స్వరాజ్యంరాలేదు. రాజకీయంగా భారతదేశములో రాజ్యాంగవిధానాలు ఎలా వుండాలని చర్చించటానికి బ్రిటనునుండి రాయబారవర్గం వచ్చిందేగాని యుద్ధకాలపు వాగ్దానమెక్కడ చెల్లించేట్టు కన్పడలేదు. వాగ్దానం చెల్లుతుందని అనుకోవడంమవ్రమ. ఇక్కడ వారు ఏలడం సేవకుకాదు. మరి గౌరవానికీ కాదు. వ్యాపారంకొరకు. తద్వారా బ్రిటనుజనాల పొట్టలు నింపుకొనేదానికి; ఆర్థికంగా ఏదో అభివృద్ధిచేస్తామన్నారు. దానివిషయంలో బ్రిటనువారి మనస్సులలో ఒకేఒక ప్రణాళికయున్నది. బ్రిటనునుండి సరకులను దిగుమతిచేసి లాభాలుగడించే ప్రణాళికయే. అందువలన యింగ్లాండులో లేబరుపార్టీగాని మరేపార్టీ పెత్తనంలోవున్నా చేయలేనిదని అది. యీనాడు మనము చూస్తున్నాముగదా! అందువలన స్వతంత్ర్యాన్ని మనబలంపైన ఆధారపడి సంపాదించుకోవలసినదియే; బయటనుండి ఏదైన సహాయంవస్తే ఆ సహాయాన్ని అందుకోవచ్చు.

అంతేగాని పరాయివారిసహాయంతో స్వరాజ్యమొస్తుందని తలంచడం భ్రమ. యిప్పుడు దేశంలో సంచారంచేస్తున్న పార్లమెంటరీ రాయబారవర్గము ఏదో త్రవ్వి తలకెత్తిపెడుతుందని తలపోయడం భ్రమ; లేక ఏదో అంతర్జాతీయంగ ఏర్పడిన ప్రపంచ సంఘంలో ప్రజారాజ్యమైన పోషలిస్టు రష్యాకు పలుకుబడి హెచ్చుగుతున్నది. అది మన స్వరాజ్యంకొరకు అక్కడ వత్తిడిచేస్తుంది అని చెప్పే భారతకమ్యూనిస్టుల మాటలు వట్టి బూటకమని, యిప్పటిదాక మౌనం వహించడమేగాకుండా 42 జాతీయపోరాట సందర్భంలో గాంధీజీ పలుకుబడి తగ్గిపోతుందన్న రష్యా వైఖరిచూస్తే తేలుతుంది. పోనీ యుద్ధకాలంలో రష్యా అంతర్జాతీయ పరిస్థితులవలన ఆలాంటి విధానాన్ని అనుసరించక తప్పలేదు, యిప్పుడు ప్రపంచంలో పెద్దరాజ్యాలన్నిటికీ రష్యాదే పై చేయి వినిస్తుంది అనుకుందామా? యీనాటి పోరటి తతిమా సామ్రాజ్యవాద దేశాల పోరటిలోనే నడుస్తుందికాని ప్రత్యేకమైన పంథాలో నడవటంలేదు. అంతర్జాతీయ రంగంలో అగ్రరాజ్య త్రయమువారు వారివారి బలాబలాలమధ్య పోటీలు పడి చదరంగపుయెత్తులు ఎత్తుచున్నారేకాని పతితరాజ్యాల విముక్తినిగురించి ఆలోచించేదానికి సమయంలేదు; వున్నా ఆలోచించారు పైగా సామ్రాజ్యవాద దేశాలతో పోటీపడేదానికంటే మించిన ఆయుధబలాన్ని ఆర్థికసంపదను పెంచుకోవలెనన్నప్పుడు వాటి పోరటిలోనే సామ్రాజ్యాన్ని పెంచుకొనేపోరటిలోనే వుంటుంది. ఏదేశమైన, అనే లూయీఫిషర్ మాటలు అక్షరాల యీనాడు అమలు జరుగుతున్నది

కాన. మనంతటమనం సామ్రాజ్యవాదముపైన మరో తుదిపోరాటము సాగించాల్సిన అవసరమెంతైన వున్నది అని తేలిపోయింది. అయితే పోరాటం, పోరాటం అని నినాదాలు యిచ్చినంతమాత్రాన లాభంలేదు. ఆపోరాటములో సామ్రాజ్యవాదం దేనిపై ఆధారపడియున్నదో దానికి అంతరాయం కల్పించే మార్గం అన్వేషించాలి.

యిటీవలే ఈనాడు యింగ్లాండు లేబర్ గవర్నమెంటుకూడా చర్చిల్ ప్రభుత్వముకంటెకూడ కరుడు కట్టిన సామ్రాజ్యవాదులు. దీనికితార్కాణం యుద్ధానంతర ఆట్లీఅనుచరుల ననుసరించి వేవెలు సిమ్లానటకాన్ని మనంపరిశీలిస్తే వారి "విభజించి పాలించే ధోరణి" వదలలేదని తెలుస్తుంది. ఈనాడు పార్లమెంటరీ రాయబారవర్గం దాని భారతరాజ్యాంగ విధానం ఏలావుండాలని నిర్ణయించేందుకు భారతదేశ స్థితిగతులు విచారించేందుకు వచ్చారట. అసలు యీవిభజించి పాలించే విధానానికి అనుగుణ్యంగా మాంటేగు సంస్కరణలద్వారా యీప్రత్యేక నియోజకవర్గాలు యేర్పాటుచేశారు. ఆవిధంగ మొదటినుండి యిప్పటివరకు నాటకాన్ని ఆడుతున్నారు. రేపు ఏర్పడబోయే ప్రజాపరిషత్తు నిర్ణయపటికూడ కాలహరణంతప్పితే ఏముండబోదు. వారి సామ్రాజ్యాన్ని నిలబెట్టుకొనేందుకు ఎంతయిన దారపోసారు. వారి సామ్రాజ్యానికి యిండియా పట్టుగొమ్మ.

ఆనాడు మాంటేగ్యు ప్రత్యేక నియోజకవర్గాల పద్ధతిద్వారా నాటినబీజాలు యీనాటి పాకిస్థాను వినాదమునకు పునాదిగయున్నాయి. యీపాట పల్లించేదానికి జిన్నాను పట్టుకున్నారు. యీవిధంగా హిందూముస్లిం ఐక్యత కధ అభివృద్ధికి ఆటంకాలు కల్పించారు. ఒకవేళ యీసమస్యను పరిష్కరించుకొన్నా సంస్థానాలు, హరిజనుల సమస్యలను ముందుకు తీసుకవస్తుంది.

ప్రభుత్వమేమిలాంగదు. బ్రిటిష్ సామ్రాజ్యం యిచ్చట ముడిపదార్థములను చౌకగ కొనుక్కొని, బ్రిటిష్ వస్తువులను లాభాలకు అమ్ముకుని తద్వారా బ్రిటన్ బలంగ వుండగలుగుచున్నది. కాన బ్రిటను వ్యాపారాన్ని దెబ్బతీయగలిగామంటే సామ్రాజ్యవాదము బలహీనపడుతుంది. దెబ్బతీయాలి అంటే బ్రిటనువస్తువులను సంపూర్ణముగ బహిష్కరించాలి. వాటికిబదులు స్వదేశీ పరిశ్రమలను పోషించాలి. పరిశ్రమలు ఏ కొద్దిమంది చేతులలోనోవుంటే వాటితో బ్రిటను వస్తువులను పోటీపెట్టి చౌకగఅమ్మి స్వదేశీ పరిశ్రమలను దెబ్బతీయవచ్చునని.అందువలన దేశం మొత్తంగా స్వదేశీపరిశ్రమలపై అభిమానం పెంపొందింపజేయడమేకాకుండ పరిశ్రమలన్నిటిని వికేంద్రీకరించిన. అవసర వస్తువులను మనకు మనం సృష్టించుకోవచ్చును. వికేంద్రీకరణ చేసిన పరిశ్రమలకు కావలసిన ఉత్పత్తిశక్తులు (Product ve forces) మన యింట్లలోనే దాగివున్నాయి. ...రాట్నాలు, ఎన్ని మగ్గాలు మచ్చుకపైకి ఎక్కున్నాయి? వాటి నన్నిటిని త్రిందకుదింపుతాము. వీటికివేరే పెట్టుబడి అక్కరలేదు. భారీపరిశ్రమలు పెట్టవలెనంటే పెట్టుబడి కావాలి. వాటిపెట్టుబడి ధనవంతులవద్దనేవున్నది స్వదేశీ మిల్లుపరిశ్రమలు పెట్టుకోవాలి అనుకున్నామా పెట్టుబడిదారీ విధానములోనున్న నిరుద్యోగం, కూలి లకుచాల తక్కువకూలీ,ముడిపదార్థములకు తక్కువ ధరలు మొదలయిన వాటినన్నిటిని ఎదుర్కోక తప్పదు. అందువలన స్వరాజ్యము సంపాదించాలి అంటే సామ్రాజ్యవాదమున్నన్నాళ్లు విదేశీవస్తు బహిష్కారమున్ను. దీనిని ఆచరణలో పెట్టుటకు స్వదేశీచేతిపరిశ్రమలకు తగిన ప్రోత్సాహమివ్వాలి. అందుకే గ్రామపరిశ్రమలను పోషించుకుంటూమా నిరుద్యోగాన్ని నిర్మూలించగలం.

విశాలమైన భారతదేశము పరచుకొనివున్న పరిశ్రమలంపై పోటీచేయాలి అంటే బ్రిటనుకు సాధ్యం కాని వ్యవహారం. అందువలన యీనాడు వెంటనే గృహపరిశ్రమలను పునరుద్ధరించేందుకు అందరం పూనుకున్నాము. పార్లమెంటరీ కార్యక్రమంలో వచ్చే మతసమస్య, సంస్థానాలసమస్యలు వుండయిందవు. యీవిధంగ ఒకవైపు ఆర్థికంగా పోరాటానికి తయారవుతూ తుదిదెబ్బకు రాజకీయం గానిర్మాణయుక్త పోరటిలో సేనాదళాలను నిర్మించుకోవాలి. అంతేగాని పార్లమెంటరీకార్యక్రమంవల్లనే స్వరాజ్యం వస్తుందని తలంచడం భ్రమ. పార్లమెంటరీ కార్యక్రమంద్వారా విప్లవవ్యతిరేకుల ఆటలు సాగకుండామాత్రం చేస్తూ పైచెప్పిన రెండుకార్యక్రమాలను ఆచరణలో పెట్టి కాంగ్రెసుతో వివిధపార్టీలు. పోరటులు వున్నాయి అంటే మనమధ్య మనం సిద్ధాంతపోరాటాలు జరుపుకోవడంతో కాలం వెళ్ళబుచ్చుతాము. అందువలన యీ పరిస్థితులలో గాంధేయపోరటిలో ఒకేనాయకత్వాన పోవాల్సిన అవసరమున్నది.

## కర్షకపూజ!

కె. దేవసుందరరావు.

కర్షకుని పూజించుమన్నా.
కర్షకునిగన కదలుమన్నా.

హలముబట్టి పొలముదున్ని
పంటలను పండించునట్టి
కర్షకాగ్రణి కరముబట్టి
కార్యమును సాధించుమన్నా ॥క॥

జాతిజంతా చేతబట్టి
జయముతనకని పయనమయ్యి
జాతికంతా బిక్షపెట్టే
మేటినిటుని దాటిగనహోయి ॥క॥

భూతమై మన నావరించియు
ప్రేతములుగ జేయునట్టి
సమసిపోసామ్రాజ్యవాదము
సగాగ్రొక్కగ నిలచినట్టి ॥క॥

పండినట్టి పంటనంతా
పరప్రభుత్వము పొట్టబెట్టుక
దనికవాడుల కండనిలచిన
గుండెలదరగ బెదరగొట్టే

తనదుపొట్టలో తలనుమార్చి
తనదు ప్రేవుల లెక్కచెప్పే
పొత్తులను సమయింపజేసి
ప్రజలలో పాలినములుపోసే ॥క॥

పంతకష్టముదైననాని
పండినిగుడున పోర్చిబుకుకు
పేదిరక్తము పారుచుండగ
పైరమిటికి యిచ్చబుండే ॥క॥

పదులదాస్యము సరిగముంచి
ధావదాస్యము పారద్రోలి
రైతు కూలి ప్రజారాజ్యము
సంతరము వెలుగొత్త దాకే ॥క॥




# డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహవ్యాధులు, పెగ, సవాయివ్యాధులకు గ్యారంటీచికిత్స క్యాటలాగు ఉచితము వి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో. (రిజిష్టర్డ్) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

# విటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరము, బుతుశూల, బుతునష్టము, నడుముగొప్పి, పిత్తలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2—8—0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్

ట్రంకురోడ్డు-నెల్లూరు.

CALCUTTA

N. N. SEN & Co's

KESHRANJAN HAIR OIL

'A good remedy for Vertigo & Headache'

H. H. Maharajah of Bamra.

*Stockists:-* **C. R. GOPAL BROS, Nellore.**

నాల్గో వారం ★

వాహినీ వారి స్వర్గసీమ

నెల్లూరు .... .... వినాయక

| | | | | | |
|---|---|---|---|---|---|
| బెజవాడ | — | సరస్వతి | గుంటూరు | — | సరస్వతి |
| రాజమండ్రి | — | మినర్వా | మచిలీపట్నం | — | మినర్వా |
| కాకినాడ | — | మెజస్టిక్ | కర్నూలు | — | [illegible] |
| విజయనగరం | — | [illegible] | సికిందరాబాద్ | — | [illegible] |

ఇతర కేంద్రాలలో విడుదలకు నిరీక్షించండి.

జమీన్ రైతు

1—2—46 :: శుక్రవారం

## ఆహారపరిస్థితి

మద్రాసురాష్ట్ర ఆహారసంఘ చర్చలు, కేంద్రశాసనసభలో సెన్‌గారి, దేశంలో ఆహారపరిస్థితి సమీక్ష పరిశీలించితే దేశమంతా క్షామానికి గురికాకతప్పదేమో ననిపిస్తుంది, ముఖ్యంగ దక్షిణయిండియా 43 నాటి వంగరాష్ట్రమౌతుందేమో ననిపిస్తుంది పల్లెల పరిస్థితులు తిలకిస్తే.

తుపానుతో తూర్పుకోస్తా పంటలు తుడిచిపెట్టుకుపోయింది. యుత్తరప్రాంతాల అనావృష్టిలో పూర్తిపంట నష్టం.

ఇందుకు మద్రాసురాష్ట్ర ఆహారసంఘము వారు యింగ్లాండుకు రావలసిన ధాన్యాన్ని యితరదేశాలు, యుత్తరరాష్ట్రాలనుండి దిగుమతి చేయించ ప్రయత్నించాలని తీర్మానించారు. సెన్‌గారి సమీక్షలో యుతర రాష్ట్రాలనుండి దిగుమతి కావడానికి అవకాశాలులేవని తేలుతుంది. ఇకపోతే యితర దేశాలనుండిమాత్రమే తెచ్చుకోగలం. తాత్కాలికంగ అవసరవస్తువులను యితర దేశాలనుండి తెచ్చుకొనుట సమర్థనీయమేకాని; స్వయంపోషకమయ్యేదానికి ప్రయత్నించకపోవడం సమయోచితమయినదికాదు. స్వయంపోషకం కాగలందులకు రైతుపుద్యమం, యితర ప్రజావుద్యమాలు ఎన్నోమార్గాలు సూచించాయి. మద్రాసురాష్ట్రంలోనున్న తుంగభద్ర ప్రాజెక్టును ఇదివరకెప్పుడో నిర్మించియున్నయడల ఇలాంటి పరిస్థితి వచ్చియుండేదికాదు. దీనివిషయం ఇంకా ఆలోచనలేకాని పనిప్రారంభంలేదు. అన్నిజిల్లాల లోను మైనరు యిర్రిగేషన్‌ప్రాజెక్టులను నిర్మించవచ్చును. యుద్ధకాలంలో "అధికాహారోత్పత్తి" పేరిట ఆఫీసులముందు ఖాళీస్థలాలను దున్నించారేకాని అనుకోదగ్గ బీళ్లభూములను సాగులోకి తీసుకరాలేకపోయినారు. శాస్త్రీయమైన ఎరువులను సప్లయిచేయలేకపోయినారు. అన్నిటికన్న జమిందారీ విధానం అధికాహారోత్పత్తికి, దేశీయసంపద అభివృద్ధికి, అసలుకు వ్యవసాయానికె హెచ్చు అడ్డంకుగ యున్నదని హెచ్చుమంది ఆర్థిక శాస్త్రవేత్తలు అంగీకరించారు. జమిందారీవిధానం తొలగించలేకపోగా చెరువు మరామత్తుల విషయంలో గాని, పశుగ్రాస విషయాంలోగాని జమిందారీ విధానంలోవున్న అడ్డంకులను తొలగించలేకపోయినారు. (ఇవన్ని వరుసగా తరువాత చర్చింతురాము) ఇప్పటికైన శాశ్వత ఆహారసమస్యా పరిష్కారానికి పూనుకొని తాత్కాలిక ఆహారసమస్యను పరిష్కరించడం మంచిది.

కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి దేశంలో ఆహారపరిస్థితిచాల క్లిష్టంగా యున్నదన్నారు. యీ క్లిష్టపరిస్థితినుండి బయట పడుటకు మన కాళ్ళపై మనమే నిలబడాలన్నారు. బాగుందిధర్మ సూత్రం. అవకాశాలు కల్పించకుండా యిలాంటి ధర్మసూత్రాలు ఎన్నైనా చెప్పొచ్చు! మనకాళ్లపై మనం నిలబడేందుకు మూడుసూచనలుయిచ్చారు.

మొదటిది ధాన్యసేకరణ. యిదివరకటికంటె ఇతోధికంగా సేకరించాలని, ఉత్పత్తి అయిన దానిలో పెద్దభాగంపై ప్రభుత్వాధిపత్యం వుండాలన్నారు. ప్రజాసానుభూతి పూర్తిగ కోల్పోయిన ప్రభుత్వము, సివిలియనులు తప్పకపోగవున్న (బెంగాలు క్షామసందర్భాన ప్రభుత్వమే ఒప్పుకుంది) ఉద్యోగవర్గం యీ సేకరణ విధానం అమలుపరిస్తే దేశంలో ఎంతటిసంక్షోభం బయలుదేరుతుందో వేరుగ చెప్పనవసరంలేదు. దీనివలన రైతులను ఉద్యోగులకు మరింత బానిసలుగా చేయడంతప్ప వేరేమి ఫలితముండబోదు. అవసరమైతే రేషనులను తగ్గించాలనడం రెండవది. ఇనకే బాలకన్నా శీరిక పరిమాణం. యుద్ధ

కాలంలో యీ రేషనింగువలన మరీ తగ్గిపోయింది. యింకాతగ్గించాలనడం పస్తులతోచచ్చేటివారిసంఖ్యకంటె తగినంతఆహారంలేక కృశించి చచ్చేవారిసంఖ్య పెరుగుతుంది. ఒక వైపున బ్రిటన్‌లో యుద్ధకాలాన రేషన్ హెచ్చయితే మన దేశంలో ఇంకా తగ్గించడం దారుణమయిన పని. దీనివలన పనిచేయువారి పనిగంటలు తగ్గిపోవడం ఉత్పత్తి క్షీణించడంతప్ప వేరేమిలాభంఉండబోదు.

మూడవది కంట్రోలు. కంట్రోలు ప్రజాప్రభుత్వమున్ననాడే సమంగా సాగుతుందికాని యీ నాటి ప్రజావ్యతిరేకమయిన ప్రభుత్వములో యీ కంట్రోలు స్కీము సక్రమంగాసాగదు. కో ఆపరేటివు ఉద్యమం బలంగాలేని సమయంలో యీ కంట్రోలు విధానంవలన మధ్యవర్తులు, లంచగొండులకుతప్ప, యిటు వుత్పత్తిదారులకుగాని, అటు Consumer కిగాని లాభం చెందబోదు. ఏమైనప్పటికి యీ నాటి ఆహారపరిస్థితినిబట్టి వెంటనే జాతీయ ప్రజాప్రభుత్వమేర్పడాలి. ఆనాడే కరువు కాటకాలనుండి రక్షింపబడతాం.

## గ్రామగ్రామాన క్షామదేవత

"యీరాష్ట్రానికి 10 లక్షల టన్నుల ధాన్యం దిగుమతి అవసరమని, ప్రభుత్వమువారు అంచనావేసిరి. కనుక అది పైరాష్ట్రాలు, దేశాలనుండి తెప్పించకపోయినచో ప్రాణహాని, బలహీనత, ప్రజలలో ఎక్కువగానుకనుక అవసరమైతె బలవంతంగానైనా రాయబారం పంపియైన, యీసరుకును దిగుమతి చేయించవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నారు."

యిది మద్రాసురాష్ట్ర ఆహార సంఘంవారి తీర్మానం. దీనినిబట్టి రాష్ట్రంలో ఆహారపదార్థాలస్థితి ఎంత దారుణంగవున్నదో తెలుస్తుంది. రాయలసీమలో పంటలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాలలో ఎంత డబ్బుపెట్టినప్పటికి బియ్యం దొరకడంలేదు. జొన్నలుకూడ కొన్నిచోట్ల దొరకడంలేదు. ఆహారపదార్థములు రాయలసీమకు వెనువెంటనే సరఫరా చేయకపోయిన వంగరాష్ట్రంలోజరిగిన కథ ఇక్కడకూడ జరిగేపరిస్థితులు ఏర్పడియున్నాయి.

పత్తికొండ తాలూకాలో రు 1-0-0 కొర్రలు 4½ సేర్లు, సజ్జలు 3½ సేరు, అమ్ముతున్నారు. ప్రజలకు తెల్లజొన్నలు దొరకడంలేదు.

కాళహస్తితాలూకాలో శివరాత్రి కురిసినవర్షమె వర్షం; చెరువులలో కొద్దిగమాత్రమె నీరున్నవి. మెట్టపైరులు పొత్తుగ ఎండిపోయినవి. వడ్లుబస్తా 1 కి రు 20 లకు అమ్ముతున్నారు అవికూడ సరిగా దొరకడంలేదు. యిదియిట్లావుంటే గ్రామాలలో రైతులవద్దవున్నధాన్యాన్ని పర్చేజింగు ఆఫీసరుగారు రు 10 లకి రిక్విజిషన్ ప్రారంభించినారు పైన రేషనుకూడ ప్రారంభించారు. తిరువళ్ళూరు తాలూకాలలోకూడ అనావృష్టివలన యిదేవిధమైన బాధలుచెందుతూవున్నారు.

ఆత్మకూరుతాలూకాలో అనావృష్టివలన మెట్టపైర్లు, మాగాణిపైరులుకూడ పూర్తిగ దెబ్బతిన్నవి.

బళ్ళారిజిల్లాఅంతటా పశువులకు గడ్డిదొరకుటలేదు. హర్పనహళ్లితాలూకాలో వున్నధాన్యం 2 నెలలకంటె హెచ్చుకాలం వచ్చేటట్లులేదు. కూలిలుగ్రామాలువదలి వలసపోతున్నారు. బళ్ళారి బస్తాబియ్యం 1 కి రు 20 లు దొంగమార్కెట్టులో అమ్ముతున్నారు. యీనెల ప్రారంభంనుంచి, పశువులకుమేత, పరిశులకుతిండి, త్రాగేనీరులేక అవస్థపడుతున్నారు.

### ఉదయగిరితాలూకాలో కరవు.

సకాలం వర్షములులేక చెరువులలో నీళ్లులేవు. మాగాణి వర్షాధారంవల్ల సాగుబడికొంత బంజరువల్లకొంత అయినది. సకాలవర్షాలులేక మెట్టపంటలు పండేసూచనలులేవు. బావులాధారం పైర్లలో సగానికి సగము ఎండిపోతున్నవి. చాలాగ్రామాలలో మంచినీళ్ళకు యిబ్బందిపడుతూయున్నారు. ఫారెస్టు రిజర్వులలో గడ్డిలేదు. పుల్లరి ప్రోత్సాహమేయుటకు తిన్నమునిరాయిచ్చుటకు ప్రభుత్వము పూనుకొనుట కనీస కర్తవ్యము.

## శాస్త్రిగారి వర్ధంతి

శ్రీ వేదం వెంకట్రాయశాస్త్రిగారి వర్ధంతి 31 తేదిసా॥ శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. గిడుగు సుబ్బరామయ్యగారు శాస్త్రిగారి సారస్వతసేవను గురించి ఉపన్యసించారు. అధ్యక్షపీఠమ్మునుంచి శ్రీ రామిరెడ్డిగారు యీ వర్ధంతి మహోత్సవములు రానురాను వన్నెతగ్గిపోవుచున్నవని, అలాకాకుండేందుకుగాను నెల్లూరు తదితరప్రాంతాలలో గల కవులను, పండితులను సమావేశపరచి నాలుగురోజులపాటు పండితగోష్ఠులు, చర్చలు, సన్మానాలు, వుపన్యాసాలు ఏర్పాటు చేయడం చాలా బాగుంటుందని, అందుకు కావలసిన ధనసేకరణకు నెల్లూరు పౌరులందరు భేదభావాలనుమాని ఏకమై ప్రయత్నించాలని ఉద్బోధించారు. కాళహస్తి రామనాథంగారు వావిళ్ల రామస్వామిశాస్త్రులు పేరిట యిచ్చిన బహుమానం వ్యాసరచన పోటీకై కె. భుజంగరావు, ఎ. సర్వేశ్వరరావులకు ఒసగబడినది.

చతుర్వేదుల రామచంద్రయ్యగారు చతుర్వేదుల రామయ్యగారిపేరిట 1944-45 సంవత్సరమున ఓరియంటల్ టైటిల్సు పరీక్షలలో ప్రథములుగా వుత్తీర్ణులైన శ్రీ తంగిరాల వెంకటసుబ్బయ్యగారికి స్వర్ణపతకము బహూకరించిరి. వందనములతో సభ ముగిసింది.

—మా. వి.

## నెల్లూరు ముచ్చట్లు

### పార్లమెంటరీబోర్డు

నెల్లూరుజిల్లా శాసనసభ్యుల నిర్ణయ విచారణకు పార్లమెంటరీబోర్డువారు 27 తేది నెల్లూరు వచ్చారు ముందు దరఖాస్తులు వేసిన అభ్యర్థులను, తర్వాత వారిని సపోర్టుచేయడానికి వచ్చిన వారిని ముఖాలు ముఖాలుగా విచారించారు. ఓరుగంటి వెంకటసుబ్బయ్య, పొన్నలూరు వీరరాఘవరెడ్డి, పొణకా కనకమ్మగారలు తప్ప తక్కిన అందరు తమ తమ వర్గాలను తీసుకవచ్చారు. ఇదంతాచూస్తే నా కళ్ళకు ఫార్సు కనిపించింది. బోర్డువారుగూడా నామ్‌కేవాస్తే విచారణ జరిపారు వినుగుతో. 28 తేది ఉదయాన్నే ఏలూరుకు వెళ్ళిపోయినారు. యిప్పుడేమీ వారి అభిప్రాయాలు వెలిబుచ్చలేదు. 4 తేది బందరులో పట్టాభి సీతారామయ్యగారి సాన్నిధ్యంలో సమావేశమై ఈ జిల్లా ప్రతినిధి ఎ. సి. సుబ్బారెడ్డిగారిని కలుసుకొని ఆలోచించి తీర్మానిస్తారట.

ఈ విధమైన విచారణ నిజాన్ని తెలుపదు. ఇట్లాగిన అయా డివిజనులలో బోర్డువారనుకొన్న పెద్దమనుష్యులను, సంస్థలను, నిష్పాక్షికులను, బాధ్యతతెలిసి ప్రవర్తించే వ్యక్తులను విచారించడం, అభ్యర్థుల మంచిచెడ్డలు, కార్యదక్షత, చేసిన త్యాగము, సమిష్టి ప్రయోజనము, దేశకాలపాత్రలు ఇవన్నీ విచారించి నిర్ణయించుకోవడం బాగుంటుంది. కాని యీ విధంగా అయాపక్షీయులు గుంపులుగుంపులుగా రావడం, చెప్పడం, యిదేమీ నాకు నచ్చలేదుబాబు.

పార్లమెంటరీబోర్డు వచ్చేరోజు జిల్లా పొలంకూలీల మహాసభ అనిపెట్టడం. అందులో నామ్‌కేవాస్తే యితరతీర్మానాలుపెట్టి చివరన ఒకఅభ్యర్థిని బలపరుస్తూ తీర్మానం ప్రవేశపెట్టడం, దాన్తో సభ గలభా పట్టిపోవడం జరిగింది. ఈలాంటిచర్యలవల్ల తమ ప్రయోజనాలకోసం ఈలాటిసంఘాలుస్థాపించి వాటిని వాడుకొంటున్నట్లు అపార్థమౌతుందిగాని, ఆ సంఘం కోసం ఈనాయకులు పనిచేస్తున్నట్లు అర్థంగాదు. ఒకనాడు వ్యవసాయకూలీసంఘం, మరొకనాడు పేద రైతుకూలీసంఘం, ఈనాడు పొలంకూలీలసంఘం, ఏమిటీ చిత్రపంథు? శర్మాదాయ! 'సత్తకునిజంగిపెక్కగుమూస్తులలో నొకడెయాడు' అన్నట్లున్నది ఆరోజు గిరిగారొస్తారని అజో ప్రకటన. ఆయనరాకపోవడంమనపక్షపు దక్కింది. ఇకనైనా ఈలాటి సంఘాల నిర్మాణంగాని, దానిప్రయోజనాలనుగాని స్వార్థాలకు వినియోగించుకోకుండే మంచిది.

ఈసభలో వెన్నెలకంటి రాఘవయ్యగారి అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు "హిందూ" పత్రిక అంటున్నది. కాని నేను విచారించగా ఆ తీర్మానం సర్దార్ హనుమారెడ్డి ప్రవేశపెట్టగానే సభలో పెద్దగందరగోళం, దాన్తో సభను చెలిపివేయడం జరిగిందట. అంతేగాని ఆ తీర్మానం జరగనేలేదట.

ఈ సభాప్రారంభకులుగా కమతం షణ్ముగంగారి పేరు అచ్చుగుద్దివుంది కాకితంమీద. ఆయన్నడిగితే తన్నేవరూ ముందుగా అడగలేదని, తనకీగొడవలే తెలియవనీ, యిక్కడకొచ్చిన తర్వాత తన నెత్తిన బద్దలుకొడుతున్నారని, ఆవేళ యీమహాసభ ఒక్కటేకాదు, మరెన్నో సభలు జరుగుతున్నవని నోటీసు చూచాను. అవేమీ జరిగినవో లేవో తెలియదు.

అసలు యీ సభలన్నీ సమావేశ వృత్తాంతం చూస్తే చాలాహాస్యాస్పదంగా కనిపిస్తుంది. యీసృష్టి యెవరుచేశారోగాని యిదిమాత్రం రాఘవయ్య ప్రతిష్ఠను పాడుచేసినది ఆ తీర్మానంతో. ఇంతా యెందుకు చెప్పవచ్చాననంటే, పార్లమెంటరీబోర్డువారి విచారణకు యివన్నీ ఉపకరిస్తవేమోననేదృష్టితో యీ దండాలపుంతా చేయవలసి వచ్చింది. ఈ అపవాదం వస్తుందనే కాబోలు 26 తేది నాయుడుపేటలో జరుగవలసిన జిల్లా జమీన్‌రైతు మహాసభనుగూడా వాయిదావేసుకొని వెంకటనారాయణరెడ్డిగారి పరువు దక్కించారు తల్పంచియులు.

ఇతర్లను ఆక్షేపించకుండా తమసంగతి తాము చెప్పుకోవడం ఉత్తమపక్షం. అట్లాగాకుండా విచారణకువచ్చి తమఅభిప్రాయాన్ని చెప్పిపోయిన లక్షాధికారులను 'బ్లాక్‌మార్కెట్టు చేసేవారని' తూలనాడడంతో, తన కమ్యూనిస్టులాబూరి జైలుకి దావు దప్పి కన్నులోట్టలోయి ప్రాణకు గెంటించుకొన్నాడు కమ్యూనిస్టు మిత్ర ముత్తరాజు గోపాలరావుగారు. ఈవిచారణవల్ల యీలాటికుళ్ళంతా దుర్గంధభూయిష్ఠమౌతున్నది. కావున యీవిచారణమార్గాన్ని మరొకవిధంగా మారిస్తే బాగుంటుందేమో! మరొకసలహా గూడా జిల్లానుండి ఒకప్రతినిధిని యెన్నుకొన్నారు కాబట్టి అతనిసలహా తీసుకొని మంచో చెడ్డో బోర్డువారే నిర్ణయిస్తే పొయ్యేది యీ తతంగమంతా లేకుండా.

### పానల్ ఎలెక్షన్ లేదు.

గూడూరు హరిజనసీటుకు 29 తేది గూడూరు సబ్‌కలెక్టరువద్ద కాంగ్రెసుఅభ్యర్థి కమతం షణ్ముగం గారున్నా. అంబేద్కర్‌పార్టీవారు 5 గురు. (1) మనుబోలు, మద్దివెంకటకృష్ణయ్య (2) గూడూరు, పత్రి ఆదిశేషయ్య, (3) రాపూరు, సాతులూరు పెంచెలయ్య, (4) నెల్లూరు, ఫురూరు సుందరయ్య, (5) నెల్లూరు, బొడ్డు శేషయ్యగారలు నామినేషన్లు వేశారు. 31 తేదిపరిశీలనలో అంబేద్కర్ పక్షంవారివి 3 నామినేషన్లు ఎగిరిపోయినవి. యికమిగిలింది ముగ్గురు. నలుగురుకు పైనవుంటేగాని పానల్ ఎలెక్షన్ వుండదు. కావున 14 తేది హరిజన ప్యానల్ ఎలెక్షన్ లేదు. అంబేద్కర్‌పక్షానికి కమ్యూనిస్టుపక్షంవారు పూర్తిసహాయందేశారు నామినేషన్ వేయడంలో. అంటే కాంగ్రెసుకు ఎదురెదురైనా కమ్యూనిస్టు సహాయం వుంటుంది.

### కలెక్టరు మార్పు

జిల్లా కలెక్టరు టి. ఎ. వర్గీస్‌గారు తిరుచునాపల్లికు బదిలీఅయినారు. వీరికి బదులు యిదివరకు ఇక్కడ డిస్ట్రిక్టుకలెక్టరుగావుండిన యస్. జోసెఫ్‌రెడ్డి బి. ఎ. బి. యల్. గారిని నియమించారు. 31 తేదిపని చార్జి తీసుకున్నారు.

వర్గీస్‌గారు సమర్థులైన గట్టి వ్యక్తి. యుక్తియుక్తంగా, సందర్భోచితంగా, మెరుకువగా రథాన్ని నడిపేవారు. వెంకటగిరి గడబిడలను గలాటాకు రాకుండా సివిల్‌కోర్టుకునెట్టి తాత్కాలిక ఉపద్రవాలను

(తరువాత 6-వ పేజీలో)

## నెల్లూరు ముచ్చట్లు

(1.వ పేజీ తరువాయి)

తప్పించిన ప్రతిభాన్వితయుక్తిశాలి. కమనమయింలో గట్టిగా పనిచేస్తాడని ఆశించియుండిన తరుణంలో వీరి మార్పు జిల్లాకు గొప్పదెబ్బ. కాని శ్రీ సెఫరెడ్డి గారు కొత్తవారైనా అనుభవజ్ఞులైన శ్రద్ధాళువున్నారు కాబట్టి పరిస్థితులు విచారించి జిల్లాను క్షామోపద్రవాం నుండి తప్పిస్తారని ఆశిస్తున్నాము. శ్రీ సెఫరెడ్డి గారు మంచివారు. దార్ఢ్యతతో పనిచేసేవారేగాని మరమెచ్చుంకోసం పనిచేసేవారు కావని ప్రతీతి. చూద్దాం.

### హనుమారెడ్డి అవ్యక్తప్రలాపాలు.

28 తేది బొంబాయిలో కమ్యూనిస్టుపార్టీవారి కార్యాలయం మున్నగువని యెవరో తగులబెట్టారు. యీ అకార్యాన్ని అందరూ నిరసించారు. ఎవరుచేశారో తెలియదు. యీసందర్భంలో నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి హనుమారెడ్డి స్టేటుమెంటు అని ఒక ప్రకటన 27.1.46 ప్రజాశక్తిలో ప్రకటించబడింది. దానిలో "ఇది కాంగ్రెస్‌సంస్థలో ప్రైకిరావాలని ప్రయత్నించే కొందరి నీచకృత్యమని నేనునమ్ముతున్నాను. ....స్వార్థానికి, అహింసపేరిట కాంగ్రెసులుసభ తగిలించుకొని పెడమార్గాలు తొక్కుతున్నవారందరినీ నేను ఖండిస్తున్నాను" అని వున్నది.

అసలు యీ అకార్యం కాంగ్రెసువారు చేశారని కమ్యూనిస్టుపార్టీ అధికారి స్టేటుమెంటులోగూడా చెప్పని విషయాన్ని, కాంగ్రెసు కార్యదర్శి పేరుతో బాధ్యతతెలియకుండా యీవిధంగా వ్రాయడం తెలిపితక్కువపని. ఇతనిప్రకటనచూస్తే ఈఅకార్యం కాంగ్రెసువారు చేశారని ప్రజలు అనుకోవడానికి కారణమౌతుంది. ఇది చాలాతప్పు. ఈలాటి బాధ్యతతెలియని అవ్యక్తులను కాంగ్రెసుసంస్థల్లో అధికారపదవులంటగట్టడం పిచ్చివారిచేతికి ఆయుధమిచ్చినట్లుంటుంది. ఈ అవ్యక్తప్రేలాపనకు యీ హనుమంతురెడ్డి మీద క్రమశిక్షణచర్యజరపడం ఎంతైనా అవసరం.

### మా సిద్ధాన్తి అస్తమయం

నెల్లూరు వైద్యుడు మొసలి రామకృష్ణసిద్ధాన్తిగారు 29.1.46 మధ్యాహ్నం దివంగతులైనారని తెలుపుటకు విచారిస్తున్నాము. సింహపురిలో జ్యోతిష్యంలో యింతమాత్రం జ్ఞానంగా చదువుకున్నవ్యక్తి లేకుండా మున్నందాలె. వర్షప్రశ్న విషయంలో వీరు చెప్పిన తేదినాటికి సరిగ్గా కురిసితీరింది ప్రతి పర్యాయము గూడా అనేది జమీన్‌రైతుపాఠకులకు తెలియనిది కాదు. వారి కుటుంబానికి మా సానుభూతి. వారి ఆత్మకు శాంతిగలుగుగాక.

### మరమనూరు కేసుతీర్పు.

2-8-45 తేదిన మరమనూరు పద్దివాండ్లు కొట్లాడుకున్న సందర్భంలో మల్లె వెంకటసామి అనేవ్యక్తి చనిపోయినాడు. ఆ ఘాతకుకారకులైన ఉప్పుపాటివారు, మల్లె వెంకట్రామూడు అనే యిద్దరికి సెషన్సుజడ్జి 31 తేది ద్వీపాంతరవాసశిక్ష విధించింది. తక్కిన 10 మందిని వదలిపెట్టారు.

### గోవిందురెడ్డిని కొట్టుట.

అన్నదేవుల గోవిందురెడ్డిగారిని, వారి యిలాకామరి 4 గురిని 27 వ తేదీ కొట్టినారు. గోవిందురెడ్డి ప్రభృతులు ఆసుపత్రిలోవున్నారు. ప్రమాదదెబ్బలు కావు. మాకింకా మూలకారణం తృప్తికా లేదు. పోలీసు రిపోర్టులో తిరువత్తూరు ఆదిశేషయ్య ప్రభృతులు కొట్టినట్లున్నది. యింకా యెవ్వరిని అరెస్టు చేయలేదు.

### అవీ-ఇవీ

నెల్లూరు రెడ్‌క్రాస్ పిల్లల ఆరోగ్యకేంద్రానికి [illegible]మూరు మైకామిషనువారు రు 225 లు విరాళమిచ్చారని సంతసాన్ని తెలుపుతున్నారు శ్రీమతి రాజం రామస్వామిగారు.

* * *

టౌను శిఖరంవారివీధిలో కిరసనాయిల్ సంపకం సరిగాలేదని కంప్లెయింట్లు

* * *

మొన్న పార్లమెంటరీబోర్డు రాకసందర్భములో ఏర్పాటులచర్యలు కసవత్తరంగాలేవు. ఉత్తమపద్ధతులు అలవర్చుకోమని మాసలహా.

* * *

టౌను కాకర్లవారివీధిలో గత 28 తేది అర్ధరాత్రిన అగ్నిప్రమాదం సంభవించింది. ఫైర్‌సర్వీసువారికి

## బండ్లపై పన్ను విధించడం అన్యాయం

యిదివరకే పన్నులభారంతో క్రుంగిపోతున్న రైతు కూలీలపై మరొక కొత్తపన్ను విధించబోతుంది. రోడ్లమరామత్తు బండ్లపై పన్నులు విధించి తద్వారా వచ్చే ఆదాయం రోడ్లమరామత్తుకై వినియోగిస్తారట. యిది వీరికి రైతుల బండ్లకుగాను శిస్తులు చెల్లిస్తున్నారు. భూమిశిస్తుతోబాటు రు 1 కి అ 0-3-0 చెల్లిస్తున్న సెస్సుతోనే రోడ్లపన్నుకూడ యిమిడి యున్నది. పట్టణాలకు పోయినప్పుడు పేరేపన్ను చెల్లిస్తున్నారు. యిక యిప్పుడు వేసేది అదనమే అవుతుంది. రబ్బరుటైర్లున్న వాటికన్న యినపపట్టాలున్న టైర్లకు రెట్టింపుపన్ను. రెండెడ్లబండికి రు 6/-లు పన్ను. రబ్బరుటైర్లను పేదయిన రైతులు కూలీలుకొనలేరు. పైగా అందు బాటులోను లేవు. రబ్బరు టైర్లబండ్లు పోవుటకు గ్రామాలకు రోడ్లు లేవు. కాన యిక వ్యవసాయకులంతా తప్పనిసరిగా యినపపట్టాలపైనే ఆధారపడకతప్పదు. యిలాంటి సందర్భాన అసలే శిస్తుభారంతో క్రుంగిపోతున్న రైతుపై ఇదొక అదనపుపన్ను వేయడం అన్యాయం. రోడ్ల మరామత్తు విషయానికికూడ యితరత్రా శిస్తుల విధానంమాదిరే పేదలపైన హెచ్చుభాగం పడబోతుంది. అందువలన దీనిని పూర్తిగ ప్రజాందోళన ద్వారా అమలులోనికి రానివ్వకుండ చేయడం మన విధి. ఫిబ్రవరి 17వ తేది లోపల ప్రజాభిప్రాయాలపంపాలి. త్వరపడి అన్ని ప్రజాసంఘాలు ఆందోళన చేయవలసినదిగా మనవి.

—అమ్మయ్య.

## — కడపటి వార్తలు —

### గాంధీ తులాభారం

అమర గురునాథనగారు మహాత్మునికి రజిత తులాభారంవేసి ఆసొమ్మును హరిజననిధికి యిస్తారు.

### రీవా మహారాజుకు స్వస్తి

రీవా మహారాజా స్టేటు కౌన్సిలులో ప్రవర్తిలేకుండా ప్రజలకు బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఇస్తున్నట్లు ప్రకటించినందులకు రాజ్యభ్రష్టునిగచేసినట్లు యిండియా ప్రభుత్వప్రకటన.

సిందురాష్ట్రి మిశ్రమ మంత్రివర్గస్థాపన అవకాశములను పరిశీలించేనిమిత్తం సర్దార్ వల్లభాయి పటేల్ 30 తేది బొంబాయినుండి విమానంలో కరాచీకి వెళ్ళారు.

### కస్తూరిబా స్మారకచిహ్నం

మట్టితో కట్టబడియున్న కస్తూరబా, మహదేవదేశాయి సమాధులను చలవరాతితో కట్టుటకు ఆగాఖాన్ మహాత్మాజీ ఒప్పుదలకు వ్రాసినారు. మహాత్మాజీ ఒప్పుదలవచ్చింది. పనిగూడ ప్రారంభించారు.

కాలిపోతున్న రెండుబట్టలను, ఒకస్త్రీని రక్షించారు. రు 150 ల కరెన్సీనోట్లుకూడ కాలినవట. సహాయానికి వచ్చినందున రు 50 వేలనష్టం రక్షింపబడ్డది.

* * *

30 తేది రాత్రి టౌను బారాషహీదవీధిలో హబీబుల్లా యింట్లో అగ్ని ప్రజ్వరిల్లి ప్రక్కమిస్టర్ రజాక్ కొట్టులోకికూడ ప్రాకింది. పోలీసు, ఫైర్‌సర్వీసువారిసహాయముతో నష్టమేమీజరుగలేదు.

* * *

సబ్‌జడ్జి బాబూరావుగారు కుమారుడు శ్రీరాములు పుట్టినదినోత్సవసందర్భాన 27 వ తేదీ సాయంత్రం టీ యిచ్చి అతిధులను సత్కరించారు.

* * *

మోటారు వర్కర్సు యూనియన్‌కు, యు. టి. యస్. వారికి పూర్తిరాజీ కుదిరింది.

* * *

నెల్లూరుజిల్లా హోల్ సేల్ కోఆపరేటివ్ స్టోర్సు రాయిజీ వీధినుండి తిప్పరాజువారివీధిలో శ్రీ రేబాల వెంకటకృష్ణమ్మగారింటికి మారింది.

### బజారు ధరలు

మొలగొలుకులు: రు 145ల నుండి రు 147 ల వరకు

| | |
|---|---|
| బంగారం సవర గ.కి | [illegible] |
| వెండి తులం గ.కి | [illegible] |

## పల్లెటూళ్లు

### వెంకటగిరి

రేషనింగు:- డిప్టీకలెక్టరు అర్ధరేషను. జిల్లా కలెక్టరు పూర్తిరేషను చేశారు. మళ్ళీ వరకరేషను తగ్గించడంవల్ల ప్రజలు బాధపడుతున్నారు. "పోరెడు నెయ్యి, నోరెడన్నమునుతిన్న బారకీయులకక్కటనేటికిదావరించె.........కమ్మని కూడులేని చెడుకాలకములో"

—పౌరుడు.

### కావలి

విద్యుచ్ఛక్తిలకు దీట్లివ్వడంలో, శానిటరీమేస్త్రీని, బిల్‌కలెక్టర్‌ను బేతంయాపించడంలో కారణ మెవరైనా చెప్పగలరా?

ఛిల్లా విద్యుద్యుధర్మాన అతుపేల్లకోరా కొంత నష్టంతో ప్రజలకు పంచటానికిపంపితె తహసిల్దారి బంహీవంతో పెద్దరెడ్డిగారి దాపడించడం విచారకరంకదా!

గత 13 వ తేదీ కలరా పేనంటువస్తే తహశీల్దార్ హుకుంఅయినా ఆరోగ్యశాఖ శ్రద్ధవహించకపోయింది. బాను: పాలకీపిలో చేరెందుకు మరివస్తుందిలేంటి!

—ఓ. వి.

### పొదిలె

పలుచోట్ల పశ్వుల జబ్బులున్నవి. డాక్టరులేడు. తక్షణం ఏర్పాటు చేయకుంటే ప్రజలు నష్టపడతారు.

—వింగళి.

### రాపూరు తాలూకా సభ.

రాపూరుతాలూకా మహాజనసభ ఫిబ్రవరి 2 వ వారంలో గోపాలరెడ్డిగారి అధ్యక్షతను జరుగును. తేదీ వివరములు ముందుతెలుపబడును.

—కార్యదర్శి.

## నెల్లూరుధాన్యం జిల్లా వెలుపలికి పోకూడదు.

మదరాసు మొదలగు ప్రాంతములకు మన ధాన్యాన్ని అచ్చటికి ఎగుమతి చేయించవలెనని ఆందోళనచేయుచు ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయుచున్నట్లు తెలియుచున్నది. ఈ సంవత్సరం మన జిల్లాలో కరువు వికటనృత్యాన్ని చేయగలదు. మన ధాన్యం వెలుపలి జిల్లాలకు పోకుండునట్లు మనం తీవ్రమైన ఆందోళన చేయవలసియున్నది. మనజిల్లా పరిస్థితులు చక్కగ తెలిసిన మన జిల్లాకలెక్టరుగారికి ప్రజలు విజ్ఞప్తిని పంపగోరుచున్నాను.

—వెన్నెలకంటి రాఘవయ్య

కావలి డి. ము. కోర్టులో

O. S. 229/45.

వాది: కూరపాటి వెంకటరెడ్డి

ప్రతివాదులు: 1. మూలంరెడ్డి సుబ్బారెడ్డి వగైరా
2. కూరపాటి శేషారెడ్డి

యీ నెంబరున వాది ప్రతివాదులమీద దావా తెచ్చియున్నాడు. 2వ ప్రతివాది నోటీసుకుగాను 4-3-46 తేదికి వాయిదా వేయబడియున్నది. వాయిదారోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై 2వ ప్రతివాదికిగల ఆక్షేపణలు తెల్పుకొవలసినది.

యం. వెంకటనారాయణయ్య, వాది-ప్లీడరు.

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

అసలు 231/1945.

వాది: తిరుమూరు వెంకురెడ్డి

ప్రతివాదులు: 4. పోతుగంటి పర్వతవర్ధనమ్మ

యీనెంబరున వాది సివిల్‌రాలమీద దావా వేసినాడు సదరు దావాకో పిని నోటీసుకుగాను, 4-3-46 తేది వాయిదా వేయబడియున్నది. నీకుగల ఆక్షేపణలు వాయిదారోజు పగలు 10 గంటలకు హాజరై తెలుపుకొనవలెను.

వంగోలు కృష్ణరావు, వాది-ప్లీడరు.


చర స్వల్పంబు! ఫలమధికము!
"పెయిన్ ఆఫ్ టాబ్లెట్సు"
అన్ని నొప్పులకు జ్వరాలకు—
"బేబీ లాక్సు" పిల్లలకు—
అమోఘముగా పనిచేయును.
అన్ని షాపులలోను దొరకును. లేనిచో—
వి. బి. అండ్ కో.,
సోల్ డిస్ట్రిబ్యూటర్సు, మాన్యుఫ్యాక్చరర్సు అండ్ కమీషన్ ఏజంట్సు.
బ్రాహ్మణపడుమనూరు (పోస్టు) గుంటూరుజిల్లా.
రైలునులో స్టాకిస్టులు కావలెను.

క్రియ
గంటలలో వీర్యవృద్ధిగల్గించు దివ్యౌషధము
[illegible] బెజవాడ.

నాణ్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్. : : నెల్లూరు

[illegible]
రత్నపురుషలేహ్యం
ఆంధ్రదేశ మునందు మొదటినుండియు సుప్రసిద్ధికెక్కినది.
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

యోగరత్నాకరము
ప్రథమ ద్వితీయ సంపుటములు 13—0—0
(ఖర్చులు ప్రత్యేకము)
గ్రంథములు దొరుకుచోటు:
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం, దండువారివీధి, నెల్లూరు.
బెజవాడలో డాక్టర్ కంఠంమెట్టు [illegible] రావు, గవర్నరుపేటలో దొరుకును.

* సవామేహ *
సంజీవిమాత్రలు.
లోకలో శ్రేష్ఠమైనవి.
7 రోజులకు రు. 1—0—0.
పోస్టేజికి విక్రయించబడును.
అబ్బరాజు నరసింహము — తెనాలి.


నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 2/46.

వాది: శింగరాజు రామారావు

ప్రతివాదులు: 1. గ్రద్దలూరు రామస్వామినాయుడు, 2. నెల్లూరు లింగారెడ్డి, 3. కనుపూరు వెంకురెడ్డి, 4. కాకుటూరు వెంకటసుబ్బారెడ్డి, 5. కంచాల వీరయ్య, 6. ముక్కాల సుబ్రహ్మణ్యం, 7. మిద్దెపోస్తి చినవెంకయ్య, 8. అల్లిపల్లి శంకరరెడ్డి, 9. సుబ్బరామ [illegible] నారాయణమ్మ, 10. షేక్ దావల్‌బీబి.

యీ నెంబర్లు వాది O. I. R. 8 of C. P. C. ప్రకారం రైతులతరపున Representative Capacity లో యీ ప్రతివాదులమీద దావాతెచ్చి యున్నారు. సదరు దావా విషయములో యింటరెస్టుగలవారు రైతుల పక్షమైనను ప్రతివాదులుగాచేరి వ్యవహరించను సమకూరదలచినట్లైతే ఆట్టివారు ఖుద్దుగా లేక వకీలుద్వారానైని 6-2-46 తేదిన హాజరై తెలుపుకొనవలసినదిగా యిందుమూలకముగా తెలపడమైనది. —బి. రామస్వామయ్య, అడ్వకేటు.

## పిల్లవాడు కనుపడలేదు

★

16 సం. 5 అ. 2 అం. ఎత్తు. చామనచాయగు బ్రాహ్మణ. నెల్లూరు వి. ఆర్. హైస్కూల్లో 5 ఫారం చదువుచుండి 12 తేది నుండి అగుపడ కున్నాడు. గుర్తులు; ముక్కు కుట్టివున్నది. కుడి కాలి గిలకకు కురుపుమచ్చ వున్నది. పేరు పిల్లారి జనార్ధనం. జాడతెలిపిన కృతజ్ఞుడను.

పిల్లారి వెంకటకృష్ణయ్య.
దాగలం. (వయా) గూడూరు.



## అమ్మబడును

★

అచ్చంరంగూన్ టేకు సరములు, దూలములు, కూసములు, దంతులు, తలుపులు, ద్వారబంధములు. కిటికీలు, చెక్కలు, అన్ని సైజులు టోకు గాను సైజువారీ.

పురి వెంకటసుబ్బయ్య, సైకిల్ షాప్,
ట్రంకురోడ్డు - నెల్లూరు.


# ఆంధ్రదేశముపై నైజాందర్బార్ చూపు!

నైజాం నవాబ్‌గారికి కాకినాడ, బందరు రేవుపట్టణాలు, సరేన్న పట్టణాలు దేనుకోవాలికి మూడమైళ్ల నోడవు దారికావాలట: 72 కోట్ల రూపాయలకు బేరం కుదిరించిగాని!

యీ తెలుగుగడ్డమీద నైజాం నవాబ్‌గారిచూపు కెంకేంటేక్రితమే పడ్డది.

"బ్రిటిష్ సామ్రాజ్యవాద దంష్ట్రాలనుండి స్వతంత్రులంగా బైటపడటకై గత 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ నాయకత్వమున, కాంగ్రెస్ అడుగుజాడలన స్వాతంత్ర్యపథమున పురోగమించుచున్న ఆంధ్ర దేశం, బ్రిటిష్‌మొగుడ్ని వదిలించుకొనాలంటూ 'నల్ల మొగుడ్ని' వరించబోవటంలేదు " అనే దీక్షసంకల్పమును ప్రకటించి, నాటి నైజాంచూపు దారింపజేసింది. ఐన, నైజాంగారు ఆశనువీడలేదు; తిరిగి మరొకసారి కన్నువేశారు.

ఇటీవల వ్యాపార రాయబారములకై ఇంగ్లండు వెళ్ళిన నైజాంప్రతినిధి సర్ సుల్తాన్ అహ్మద్ క్రిప్సుతో 'బందర్ రేవు, ఆరేవుకు రహదారి' కావాలని బల్లగుద్ది వాదించాడట! ఆవిషయమై మంతనాలుగూడ జరిపాడట అధికారులతో!

ఇదేసమయంలో, నైజాంరాజ్యంలోని కొందరు ప్రముఖులు ఆకోర్కెలను బలపరుస్తూ, ఆందోళన బయలుదేరదీశారు. ఈ అన్యాయపు కోర్కెలను ఆంధ్రులు సహించరు. నైజాంరాజ్యంలో ప్రజాస్వామికం లేకపోవటమేగాక, ఆంధ్రుల వసేరీతుల అణగద్రొక్కుతున్నారు. ఆంధ్రభాషకు తీరనిఅపచారము సల్పటమేగాక, ఆంధ్రభాషా వ్యాప్తికి ఆటంకాలు, అవరోధాలు కల్పిస్తున్నారు. అటువంటి నైజాంరాజ్యంలో ఆంధ్రభాగాలనుకల్పుటనే ఆంధ్రులు సహించరాదు!

హైదరాబాదు సంస్థానాధిపతులు సార్వభౌమత్వాలు పోవాలని, ప్రజారాజ్యాలు ఏలబడాలని వాంఛించబడే యీ యుగంలో యీసంస్థానాధిపతి సామ్రాజ్యతృష్ణ గర్హనీయము. నైజాం దురాశను యెదుర్కొనుటకు ఆంధ్రులందరూ యేకోన్ముఖముగ, ముక్తకంఠముతో ఒక్కవ్యక్తిగా ఆందోళన సాగించవలెను.

## ఫిబ్రవరి 7
## నిరసనదినోత్సవం

"కాకినాడ, బందర్ ఆంధ్రప్రాంతములను, నైజాం కబ్జాచేయ జూచుచున్నది. దీనిని ఆంధ్రులెవ్వరును సహించజాలరు. ఈవిషయమై బ్రిటిష్, భారతప్రభుత్వాలకు ఆంధ్రప్రజా-అసమ్మతిని తెల్పుటకుగాను ఫిబ్రవరి 7 తేది ఆంధ్రులు యెల్లెడలా సభలు జరుపవలెను" అని కేంద్ర ఆంధ్ర శాసనసభ్యులు ఆచార్యరంగా, న్యాయపతి నారాయణమూర్తి, గంగరాజు, అనంతశయనంగారలు ఒక సంయుక్త ప్రకటన చేశారు.


శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

(చింతలూరువారి)

బ్రాంచి: ట్రంకురోడ్డు, నెల్లూరు.



పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి : 7, సారంగపాణికోవెల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి : 15, ఫిగరోయిపిల్లవీధి, తెప్పకుళం, P. O.

అన్ని మందుల షాపులలోను దొరకును.



కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెండ్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెండ్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.


# లోకాభిరామాయణం

ముండి జగన్నాధం

భారతదేశానికి అధినివేశ ప్రతిపత్తినిస్తే సంతృప్తి కల్గుతుందని ఆంగ్లేయులు అనేకమంది భావిస్తున్నారు. ఇది తప్పుఅభిప్రాయం. ఇక్కడవుండే వాస్తవిక పరిస్థితులకు అధినివేశ ప్రతిపత్తిసరిపోదు. బ్రిటిష్ అనుబంధ రాజ్యసమాఖ్యలో ఈదేశం యిమడదు. బ్రిటిష్-భారత భావిబాంధవ్యాన్ని భిన్నదృష్టితో పరిశీలించడం అవసరం. ఉభయరాజ్యాలు సంపూర్ణమైన సరిసమానత్వాలు కలిగివుంటూ భారత-బ్రిటిష్ సమ్మేళనం పెంపుకావలెను. స్వకీయ శ్రేయోభిలాషులై, బ్రిటిషుప్రజలు ఇండియాను పరిపూర్ణంగా తమ రాజ్యంతో సమాన హోదాకల్గిన రాజ్యంగాచేయడం ఉత్తమం—మేజర్ వైయట్ (బ్రిటిష్ రాయబార వర్గంలోని లేబర్‌పార్టీ ప్రతినిధి బొంబైలో జనవరి 19 న గావించిన ప్రకటనలోనుంచి)

అందుకనేకాబోలు క్రిప్సుప్రతిపాదన ఇక చెల్లదని ఈపెద్దమనిషి స్పష్టీకరించారు. కాంగ్రెస్ ఆందోళన మూలాన ఆప్రతిపాదన పీగిపోయిందని మనంసంతోషించరాదు. మునుపు పెడరేషనుపోయి, 1935 చట్టం స్థానే కేంద్రంలో 1919 చట్టం ఈనాటికీ అమలు జరుగుతున్నది. క్రిప్సుప్రతిపాదనస్థానే రాగలసూత్న ప్రతిపాదన ఏమిటిదీ పొగలోనుంచి కగలోకిపోస్తుందా?

వైయట్‌బాబుహితవు పెడచెవినిబెడకపోతే, సమస్య నత్వరమే పరిష్కారం కాగలదు. అనగా నెహ్రూజీ హితోపదేశం అవలంబనీయమై, వరాయి పాలకవర్గం మూటముల్లె సర్దకపోతే, గొడవే వుండదు.

నిర్మాణకార్యక్రమాన్ని అవలంబించే సేవకులే ఇకమీద కాంగ్రెస్ సాంవత్సరికమహాసభలకు ప్రతినిధులుగా రావలెనని గాంధిజీ శిఫారసు చేసినారని సర్దార్ పటేల్‌ద్వారా తెలుస్తున్నది.

నిర్మాణ కార్యక్రమంలో 18 అంశములున్నవి. కొత్తగా అందులోచేర్చిన విద్యార్థి, రైతు, కార్మిక సంఘాలప్రోత్సాహం సహా. ఈనాడు రాష్ట్ర మండల కాంగ్రెసు సంఘాలకు, దైనందిన వ్యవహారం సాగించేవారికి విశేషం సంబంధంలేదు. యిందుకుగాను ఇటీవల మహారాష్ట్రంలో ఏర్పడిన రీతిని కాంగ్రెస్‌వర్కర్లసంఘలేర్పడి వాటిద్వారా ఎన్నికపొందినవారిని కొందర్ని ప్రతిమండలమునుంచి కాంగ్రెస్ మహాసభకు ప్రతినిధులుగా రప్పిస్తే మంచిదని నా మతం. ఈ మేరకు కాంగ్రెస్ అంగ నిర్మాణంలో మార్పుచేయించవలెను. ఇందుకై వర్కర్లు ఏకీభావం గల్గి వర్తించడం అవసరం.

నన్నడిగితే ఈదేశంలో అమితంగా, అందరికన్న ఎక్కువగా పీడింపబడేవారు రైతుకాదు, కూలీకాదు; కాంగ్రెస్ వర్కర్. ప్రతి అధర్మవాది పీడన అక్కర

వలానికై విశ్వప్రయత్నంచేస్తారు. పీడే అతని హంగామాకంతటికీ పునాది. అంతేగాక గురువు కంటె మిక్కిలిగా శపించి, వారించి కార్యం సాధిస్తారు. కరాచిక్ చెవిగొట్లగలరు కూడాను.

ఈ పీడితవర్గం మేల్కాంచకపోతే, కాంగ్రెస్ సందేశం దిగంతములవ్యాపించి, ఏకపతాకంక్రిందకు దేశమంతారాలేదు. కోతెలు, కోతెలు కొట్లాటలవి; అవి నాయకులనైజం. చైతన్యంగల మనలేగలు తమ కాళ్లపైనగకుండా జాగ్రత్తపడవలెను.

భావస్వాతంత్ర్యం, వివిధాభిప్రాయ ప్రకటనకై స్వేచ్ఛ, వర్కర్లకైనందిన వ్యావహారికంలో అటంకంకారాదు. ఆదర్శ ప్రజాస్వామికవాదికే ప్రతిపాదిత ప్రథమ ప్రధానసూత్రం-'నాఅభిప్రాయం ఎదటివాని అభిప్రాయానికి భిన్నమేకావచ్చును-ఐనప్పటికీ వానిభావాన్ని ప్రకటించగల స్వేచ్ఛావకాశంకొరకై నేను పోరాడుతాను'-ఆచరణయోగ్యం కావలెనని నాప్రతిపాదన.

దారినవద్దరయా శాస్త్ర, శాస్త్ర, షారాష్: అని చిచ్చులపిడుగు చల్లంగా ఒక మాట విడిచేసరికి, మండుటెండల దేశంలోమాడి వెంగుటారుసీమలో పరినల్లున్నదికాబోలు నరేంద్రమండలికి: ఇదివరకు పొరపాటననైనా సంస్థానాధిపతులను కనికరించి మాట్లాడిన నెహ్రూజీకి ఇంతదయుకొల్గడం మహాభాగ్యమని తలచుకుంటూ, భవిష్యత్తులోనూ తమనొకకంట కనిపెడుతూ చల్లటిచూపు చూచేబుద్ధిని ఆ మహానుభావునికి పుట్టించవలెనని ఈ 'రాజమ్మలు' వేయి దేవుళ్లకు మ్రొక్కుకున్నారని మా గూఢచారిద్వారా తెలియవచ్చింది.

తన గర్భశత్రువైనా మంచిపనిచేస్తే, దానిని మంచిపనిగానే ఉదారచరితులు పరిగణిస్తారు. వారికి సత్తార్యం హితవు. దుర్మార్గం అసహ్యం. ఆత్మబంధువులైనా వక్రమార్గానుసారులు వారికిగిట్టరు. పరాయివారైనా పరహితచింతకులు వారికి ఆత్మీయులు. 'వసుధైవ కుటుంబకమ్.'

* * *

## అక్కడ-ఇక్కడ

మన దేశంలోని ఒక మండలం సాధారణంగా 1000 చదరపుమైళ్ళ విస్తీర్ణంగల్గివుంటుంది. యూరప్‌లోని కొన్ని రాజ్యాలకంటె ఎక్కువ విశాలమైనవి మండలములు. వికాలజిల్లా (బిల్పనపూర్వం) విస్తీర్ణంలో, జనాభాలో డెన్మార్క్ దేశాన్ని మించినది. స్విట్జర్లాండులోకంటె ఎక్కువజనాభా (బెంగాల్) మైమెన్సింగ్ మండలంలోగలదు. బీహార్‌లోని తిరుహూత్ డివిజన్లో కెనడాలోకంటె ఎక్కువజనాభా వున్నది.

—మన ఇండియా.

## చిత్రజగత్

# స్వర్గసీమ

— టి. వి. ఆదినారాయణ, B. A.

మల్లన్ననాగేలు, యెద్దుల్లేకుండానే నడిచినట్లు, వాహినివారి రథంగూడా రామ్‌నాథ్, శేఖర్లు లేకుండానే చక్కగా నడవడం గమనార్హం. అపవాద రహితంగూడా.

Men may come and men may go, but I go on for ever.

పిక్చరేమో బాగున్నది. కాని పూర్తో చాలామంది పిక్చరు బాగా లేదంటున్నారు. తప్పు వాళ్లదికాదు దర్శకునిది. ఎందుకంటే "హైలైట్సు" (ప్రధాన ఘట్టాలు) అవి తాననుకున్నవి కేవలం సంకల్పమాత్రంగానే వుండిపోయి, దానికంత "పరిణామ" లేనందువల్ల వాళ్ళని Catch చేయలేక పోయినయి. "పరిణామ"న్ని Stress చేస్తున్నట్లనిపించకుండా Stress చేయడం దర్శకునికి చేతకాలేదు. అది చేతకాక, పిక్చరు చాలా హై క్లాసు, అర్థంచేసుకోటం మీకు చేతకాలేదంటారు ఏమన్నా అంటే. తాను సృష్టించదలచుకొన్నవి వ్యంగ్యంగానే వుండిపోయి దానివంత వ్యక్తీకరింపబడనందున అస్ఫుటమై, చూచేవారలకు మరుగుపడ్డయి.

"హైలైట్సు"ను నాలుగైదింటిని ఉదహరిస్తా. అసలు అన్నిటికన్నాముందు యింకోమాట. ఏదో కథగాక, యిష్యశృంగుడికథే నాటకవస్తువుగాస్వీకరించడం వీరి ప్రేరితమనీ, ఆ దేగతి వీకుకూడా అవుతుందేమోనని పెళ్ళాంఅన్నా. కాదులేలని, అందుకు తానదేగతికావడం, యిది నిజంగా ఒక రచనాసైపుణ్యమే. (Coming events cast their shadows before) ఇక్కడ కథ గృహలక్ష్మి లైన్, అనగా మీటర్‌గేజ్ మారి బ్రాడ్‌గేజైంది.

ఇంక "హైలైట్" నెం. 1 రానర్ఘవతితుడయ్యే నాటి సాయంకాలం. తనకోసం రోజూ ఎదురు చూచే యిద్దరు పిల్లలూ, ఆరోజు ఆకాలంగంటెందితే తల్లి వారిని లోపలికి తీసుకొనిపోతూ "నాన్నరాడా" అంటే, "వస్తారులే" అని బుజ్జగించి చెప్పడంలో కరుణరసం ఉట్టిపడుతుంది. పిల్లలద్వారాకాక ఇంక అనేకవిధాలుగా యిదే సన్నివేశం చూపించివుండొచ్చు. కాని పిల్లలద్వారానే యిది చూపించడం దర్శకుని ప్రతిభే.

(2) పిల్లల్నిద్దరినీ తీసికొనిపోయినప్పుడు, తండ్రి వాళ్ళని నిరాకరించగా, వాళ్లు తనతల్లిచూస్తే, ఆయన తప్పినా నాకుతప్పుతుందా అని అపారమైనమాతృప్రేమ కనుపడుతుంది. ఇక్కడ మూర్తిగారినటన, దర్శకునిరచన, రెండూ రెండే. జయమ్మ situation ను save చేస్తుంది. (అనగా పరువు దక్కిస్తుంది). ఇదసలు climax scene అనా నాటకాని కంతటికీ శిఖరంవంటిది. climax ను సరిగా handle చేయడమంటే నోటిమాటలా దర్శకునికి నటకుడూ, నటకుడికి దర్శకుడూ ఎట్లా అనిపించినా చూచేవాళ్ళకు సర్కస్‌ఏమిగా, రింగ్‌మాస్టరూ జ్ఞాపకం వచ్చారు. దారాపుత్రాదులమీదిప్రేమకూ, కాముక వ్యాపార నివకర్త్వనీకిగల సంఘర్షణ అవగింజలో అర్ధభాగమైనా ఆమొహంలో కనుపడలేదు.

(3) మిషనుమీద ఒరిగి నిద్రపోతున్న భార్యనూ తన ఫోటోమీద ఆమెపెట్టియున్న పూలనూచూచి, అపూర్వ శనమూర్ధమున నుండవలసినవికావనీ, పతివ్రతా శిరోమణుల పాదతలములం దుండవలసినవని తెలిసికోడం యింకోరచనాచమత్కృతి.

(4) నిద్రలో చెయ్యితగిలి oil-can (మిషనుకు నూనెవేసే చిన్నడబ్బి) కిందపడితే అప్పుడుకు లికిపడి పోవడంలో వస్తెంతట్టుకొనిపడబోగా భార్య "దొంగలు, దొంగ"లంటూ నిద్రలేచి దీపం వెలుతురున అతన్నిచూచి "స్వామీ" అని భర్తృపాదం మీదపడడం- ఇక్కడి shot-division (సీన్ల విభజన) జయమ్మనటనా, బి. యన్. జయమ్మలకు యిద్దరికీ పేరుతెస్తుంది.

(5) నేను ఏడేలు కొనుక్కోవాలని నువ్వేయిస్తున్నావా? రేపు తప్పక కొనుక్కొంటాలే అన్నప్పుడు "వద్దులే హిహీ" అంటే, నాపేరు నీకెట్లా తెలుసునని అడిగితే "అప్పల్ల పేరడిలే" అని గబగబ నడిచి హాస్యభోల నాగయ్య బేషనిపించుకున్నారు. కాని అప్పుడుకూడా మొహం అట్రక్కన్నందువల్ల దానప్రకటనతో బయటుదలేకపోయింది.

"హై లైట్సు"ని పైన నేనుసూచించినవి ప్రేక్షకులకు చూచేటప్పుడు స్వతహాగా స్ఫురించకపోయినా చెప్పినప్పుడైనా అట్టివనిలోస్తే ఈ విమర్శవల్ల కొంత ఫలితమున్నట్లే.

కథ చాలా పేలవంగా వున్నదని కొందరి అభిప్రాయం. నిజంలేదు. సుప్రశస్తమైన హాలీవుడ్ పిక్చరులన్నీకూడా ఈ Eternal Trangle లోనివే. అనగా ఇద్దరుపెళ్ళాలూ, ఒక మొగుడో, ఒక మొగుడూ, యిద్దరుపెళ్ళాలో? కాని వాళ్ళ సిద్ధహస్తం మన కప్పుడే ఎట్లావస్తుంది?

ఈ హైలైట్సునన్నిటినీ ఊహించినందుకు దర్శకుని శ్లాఘించవలె. కాని వాటి Executionలో (అనగా వాటిని ప్రదర్శించడంలో) పప్పులో కాలుబడ్డది. ఎట్లా వుండాలన్నది యిప్పుడు అప్రస్తుతం.

Humour nil (హాస్యం సున్న). శివరావ్ దండుగ. పాటలు తద్దినమంత్రాలు. కర్నాటిక్ మ్యూజిక్ అయితేమటుకు, యింత "గౌరికళ్యాణ" రకమా? పిల్లవాడికి జ్వరము ఒకపక్క తంచుతుంటే దాని పాటా? 7 ఏండ్ల పెద్దవకులాలేంటి?

ఛాయాగ్రహణం, శబ్దగ్రహణం పరవాలేదు. ఒక్కక్లోజప్పైనా మరచి నా మరపుకు రానట్టులేదు. All-Star Cast- ఆక్టర్లందరూ తారాజువ్వలే. పదిమందికి చెప్పుకోడానికి పనికొస్తుందిలేండి.

కొంచెం ముసలిదనిపించినా జయమ్మకు Special mention (అంటే ఆమెపేరు ప్రత్యేకంగా చెప్పవలె.) ఇంత లేతవయస్సు వేషాలు నాగయ్యకిచ్చి, ఎందుకి నలభైయ్యో పడిలో ఆ బ్రహ్మర్షి కష్టపెట్టడం? ఆఖరుమాట- తెలుగుపిక్చర్లకు Hope (సజీవంగావుంటవనే ఆశ) వున్నది. ఎంతమంది ఎన్నిపిక్చర్లు పాడుచేసినా అప్పుడప్పుడు కొత్తయిట్లాంటిదొకటి వస్తుంటే ఉరువు లేకుండాజేయ లేరు మన తెలుగు డైరెక్టర్లు తెలుగు పిక్చర్లను.

## సూక్తులు

"ప్రజాస్వామికము వర్ధిల్లాలంటే అవశ్యప్రాయమైన స్వయంపోషకత్వము, స్వయంపరిపాలనమును అమలుజరపాలంటే, గాంధీయమార్గమే శరణ్యము."

—ఆచార్య అగర్వాలా.

"అమ్మలరక్తము నాస్వాదించియెరుగని పవిత్రభారతహస్తములచే, యిందోనేషియా స్వాతంత్రమోదుల రక్తమును స్రవింపజేసి పాపముచేస్తున్న సామ్రాజ్యవాదమునకు స్వస్తివాచకము పాడుటలో ఆశ్చర్యమేమీలేదు."

—కేంద్రశాసనసభలో శరత్‌చంద్రబోస్.

ఈనాడు కాంగ్రెసు ఇండియామంతటియేకాక ఆశియానుండి బ్రిటిష్‌వారు వైదొలగాలంటుంది. ఈ మూడుసంవత్సరాలలో భారతదేశం చైతన్యవంతమైనది. స్వతంత్రం చేపట్టవస్తున్నాము. ఒప్పందాలకు ఓటరువున్నవారు జాగ్రత్తవహించాలి. కాంగ్రెసు పోరాటంకు ఎదురుచూడడంలేదు. అయితే తుదిపోరాటానికి సిద్ధమౌతుంది.

—వల్లభాయిపటేల్.

"దేశం మనఆశయమైన స్వాతంత్రము చేరువకు వచ్చింది. సంవత్సరాలు, నెలలకాలంపట్టదు. స్వరాజ్యం అతిత్వరగవస్తుంది. స్వతంత్రం చేపట్టవచ్చినకొలది ప్రజాదాక్ష్యతలు హెచ్చుతున్నాయి. ఐక్యత, క్రమశిక్షణ, యీనాడు చాలఅవసరంగ వున్నాయి. చచ్చినశవానికి, బ్రతికివున్న మనిషికి ఎంతబేధమున్నదో, దానికు, స్వతంత్రజాతికి అంత తేడాయున్నది."

—ఆర్యజీదు ఆజాద్.

"స్వాతంత్రం యిప్పుడు ఏమంతదూరంగాలేదు. యీనాడు స్వాతంత్రాన్ని సాధించుటకు ప్రమాణాన్ని తీసుకుంటున్నాము. కాని అతిత్వరలోనే సంపాదించి స్వరాజ్యాన్ని కాపాడుకొనుటకు ప్రమాణాలు తీసుకోబోతున్నాము. అయితే స్వాతంత్రాన్ని సంపాదించేమార్గం, కాపాడుకునేందుకుకూడా ఉపకరించాలి. కావున కాంగ్రెసు ఆదేశించిన అహింసామార్గమే యీనాడు సునిశితమైనమార్గము. వ్రిజలు సంక్షోభసమయాలలో ధైర్యమైన అహింసాధోరణిలో ఎదుర్కొవాలి. కాంగ్రెసు ఎప్పుడూ అహింసా ఏదానంనుండి ఆవలకుపోలేదు.

—జవహర్.

వచ్చేవత్సరం మరల యీప్రమాణపత్రమును పునశ్చరణచేయకుండ స్వాతంత్రము సంపాయించుదామనే ఆశతోవుందాము.

—మహాత్ముడు.

### గాంధీజీ కలంపోయింది.

త్యాగరాయనగర్‌లో గాంధీజీ కలం పోగొట్టుకున్నారు వారు వీరు యివ్వడానికి పూనుకుంటే "ఇప్పటినుండి కలంతో నాకుపనిలేదు" అన్నారు మహాత్మాజీ.




తాత్కాలికంగా ఉపశమనము కలిగించే మందులను వాడడం చాలా వెర్రితనం"

అప్పటికప్పుడు వెంటనే గుణమిచ్చుటయేగాక, ఉబ్బసవ్యాధియొక్క మూలకారణములను రూపుమాపి శాశ్వతంగా నయము చేయునది పురోహిత్‌వారి శ్వాసహరి మాత్రమే. శ్వాసహరిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గు పోయి, శ్వాసధారాళముగుటయేగాక, కీర్ణకోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గిపోవును.

ఉబ్బసము, ఊపిరి సలుపకుండుట, నడుము నొప్పి, గొంతుకలో నసకలిగించు దగ్గు, మొదలగు గుండెజబ్బులకు శ్వాసహరి (బిళ్ళలుగాని ప్యాకెట్లు) ను వాడుడు. బలవర్ధకము, పుష్టి కేపులు, బీదికే బాధపడు ఉబ్బసవ్యాధిగ్రస్తులగువారు శ్వాసహరి కాంపౌండు (ఎరుపురంగు ప్యాకెట్లు)ను వాడుడు.

అందుకెమిస్టులవద్దను, 3, 6, 12 డోసుల సైజులలో, రు 3-8-0, 5-12-0, 10-8-0 లు ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:—


మెసర్సు: అప్పా & కో, పైనాపిల్ బజార్ రోడ్డు.

.. శ్రీ క్రిష్ణన్ బ్రదర్స్, తంబుచెట్టిపేట.

.. అమృత రత్నాకర ఫార్మసీ. గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేయువారు:

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.



PUROHIT SHWAS-HARI

## నెల్లూరు ప్రజలకు హెచ్చరిక

అయ్యలారా:

బలవర్ధకమును సమస్త వ్యాధిహరము అగు మా ఆనంద ఔషధము, మా ప్రసిద్ధ సమస్తాయుర్వేదౌషధములను C. R. గోపాల్‌బ్రదర్సు- బ్రాంచి రోడ్డు నెల్లూరు, వారివద్ద విరివిగా అందరికిని అందుబాటులో నుండునట్లు ఏర్పాటు చేసితిమని సంతోషముగా హెచ్చరించడమైనది.

ఇట్లు, విధేయులు,

డాక్టర్

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,

1-1-46 .... రాజమండ్రి

## వ్యవసాయ పనిముట్లు మెట్టతాలూకాలకు రెట్టింపు కోటా

మద్రాస్ వ్యవసాయశాఖాధికారి శ్రీ బి. వి. నార్‌గారి వాగ్దానం.

మద్రాసురాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరుగారు యీ 17 తేదీ పాలిటెకు విచ్చేసినపుడు స్థానిక కాంగ్రెసు రైతునాయకులు వారికి స్వాగతమొసంగి అల్పాహారవిందొసగినారు. జిల్లా జమీన్ రైతుసంఘ కార్యదర్శి మహానందిగారు డైరెక్టరుగారికి మెమోరాండం సమర్పిస్తూ జమీన్ రైతుల యిబ్బందుల విశదీకరించారు. యీ జిల్లాలో హెచ్చుభాగము మెట్టప్రాంతమై జమీందార్లక్రింద వున్నది. యీ భూములన్నీ మెట్టప్రాంత జమీందార్లక్రింద వున్నవి. యీ భూములన్నీ మెట్టసాగుకాబడేవి. భూములు రాతిమయంగాన వ్యవసాయ పనిముట్లు అరుగుదల జాస్తి. అందువల్ల వ్యవసాయపనిముట్ల అవసరం డెల్టాప్రాంతాలకన్నా ఎంతోజాస్తి. యీప్రాంతాల్లో అగ్రికల్చరల్ డిపోలు కొత్తగా స్థాపించినప్పటికిన్నీ, జిల్లాకొచ్చే యినుప కోటా న్యాయంగా పంపకం జరుగకుండా అందరికి సమానమని యిస్తున్నారు. లోగడనుండి డెల్టాలాకాలవాసు వారల యిబ్బందుల తీర్చుకొంటూవుండి మెట్టప్రాంతాలకీమధ్యనే కొద్దిసప్లయి వస్తున్నమారెంటిపే పక్క చేగాటకప్పాయు. ప్రతిఫిర్కాలో డిపోలు లేనందున మామూలు రైతులు వక్క పనిముట్లు కొరకు తాలూకా సెంటరుకు రావాలంటే పనులు మునుగుతున్నాయి. చిన్నరైతులకు వుచితంగా విత్తనాలు సప్లయిచేయాలి. జమీన్‌లలో పూర్వం పప్పు ఆకు ఎరువుక్రింద వుచితంగా తెచ్చుకొనేవారు. కాని యిప్పుడు పర్మిటుపద్ధతిపెట్టి అనుకూలురకు ఇవ్వుచు యిస్తున్నారు. అందువల్ల ఎరువులు చాలటలేదు. అడవులలో మేకలు మేపరాదని నిర్బంధించుటవల్ల రైతు అర్థికంగా, ఎరువులలోటువల్ల దెబ్బతింటున్నారు. జమీన్ జలాశయాలన్నిటిని ప్రభుత్వమే క్రొత్త యిర్రిగేషను చట్టప్రకారం రిపేర్లు జరిగించాలనియూ వ్యవసాయ మేస్త్రీల సంఖ్య పెంచి తద్వారా నవీన వ్యవసాయపద్ధతుల బోధ జరిగించాలనియూ కోరిరి. డైరెక్టరుగారు సావధానంగా విని తానెప్పుడూ రైతు మేలుకు పాటుపడతాననీ, మెట్టతాలూకాలకు ఇనుప కోటా యితరప్రాంతాలకన్న జాస్తిచేస్తాననియూ, ప్రతిచోట ఫిర్కాడిపోలు పెట్టుటకు నిశ్చయించినాడనియూ, కాని కమీషనుపద్ధతిపై ఎవరైన వ్యవసాయపనిముట్లు, ఎరువులు, విత్తనాలు అమ్మకాలు పెట్టవచ్చునియూ చేయిస్తాననియూ, ప్రభుత్వానికి కొన్ని స్కీములు వ్రాసిపంపాననీ, అవి అమలులోకివస్తే చాలమందిరనియూ, యీ మధ్యనే ప్రభుత్వం డిప్యూటీ డైరెక్టర్ల స్థానాలు కొన్ని సృష్టి చేసినదనియూ, వీరిద్వారా యిర్రిగేషను పనులు తనిఖీచేయించి క్రొత్తవి అమలులోకి తెప్పిస్తాననియూ తెల్పిరి.

కొత్తపల్లి కామాక్షియ్యగారి

## పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, శుక్రవాతం, దద్దు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కొత్తపల్లి కామాక్షియ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల బొష్షధము మాత్రమే వాడుడు. ఇతరుల మందు వరి ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధము వెల రూ. 7-0-0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కొత్తపల్లి వెంకటప్పయ్య, నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు, 183 కొత్తపల్లివారివీధి, నెల్లూరు.

# పల్లె పల్లెన స్వతంత్ర ప్రమాణ స్వీకారం

స్వతంత్రదినోత్సవ సందర్భములో, పొదిలిలో ఎం. దుర్గిభాష్యనరావుగారి అధ్యక్షతన బహిరంగసభలో పంచాగ్నుల వెంకటేశ్వరశర్మగారు ఉపన్యసించిరి. తరువాత ప్రమాణపత్రము చదివిరి.

యింకుపూరుపేటలో బుడమగుంట వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను యర్రంరెడ్డి కోదండరామరెడ్డిగారుపన్యసించారు. అధ్యక్షులు ప్రమాణాన్ని చదివిరి.

బ్రాహ్మణకాకలో: కుమం యీశ్వరరెడ్డి అధ్యక్షతన ప్రమాణాన్ని తీసుకొనిరి.

పాయకరావుపేట: యర్ర రామారావుగారు అధ్యక్షులు ప్రమాణాన్ని తీసుకొన్నారు.

కొల్లివరలో: శ్రీరెడ్డి వెంకటరెడ్డిగారు అధ్యక్షులు దరువూరి వీరయ్యగారు మాట్లాడినారు. స్వతంత్ర ప్రమాణాన్ని చదివారు.

పురివెందలలో నేతాజీ జయంతి కాంగ్రెసు, విద్యార్థికాంగ్రెసుల యాజమాన్యాన జరిగింది.

కావలిలో స్వతంత్రదినోత్సవం ఉ. యల్ నరసింహారావుగారి అధ్యక్షతను జరిగింది.

చెన్నూరులో పోతూరు సుబ్బయ్యగారి అధ్యక్షతను స్వతంత్రదినోత్సవ సభ జరిగింది. సుందరరావుగారు జండా ప్రతిష్ఠచేసిరి. కొసరాజు అమ్మయ్యగారు ఉపన్యసించారు. ప్రమాణపత్రమును చదువు వప్పుడు 4 గురు కమ్యూనిస్టులు పాల్గొంటినప్పటికి లేచి నిలబడలేదు.

## విద్యార్థులపైన హెడ్‌మాస్టరుకినుక

కలికిరిరాళ్ళుబైలు పరసనగా రాష్ట్ర విద్యార్థికాంగ్రెసువారి ఆదేశంప్రకారం రాష్ట్రమంతటా పోయిన నెం 1 వ తేదీన సభలు జరిపారు. కొన్నిచోట్లసమ్మె జరిపిరి. అక్కడ తెనాలి విద్యార్థులుగూడ సమ్మెచేశారు దానికికూడ జనవరి 23 తేదీన సమ్మెలో పాల్గొనిన వారికి 8 రోజులపాటు శిక్షవేసితినని సర్క్యులర్ పంపారు. యీవిధంగ 40 సం॥ములో కూడ విద్యార్థులపైన పంతుళ్ళదౌర్జన్యాలు సాగిస్తే ఎలాగంటారు ఆస్థానిక విద్యార్థికాంగ్రెసు కార్యదర్శి.

కంటుకూరులో నందా మార్కండేయశర్మగారి అధ్యక్షతను స్వాతంత్ర్యప్రతిజ్ఞను తీసుకొనిరి.

పొరేటిపాటి గ్రామంలో నంబూరు ధ్రువ మహారాజుగారి అధ్యక్షతను ప్రమాణాన్ని స్వీకరించుచుండి జ్వాల రామయ్యగారు జండా ప్రతిష్ఠచేసిరి.

బోగోలు: పతాకోత్సవం ప్రభాతభేరి. ప్రమాణ స్వీకరణ.

ఇడుపులపాడు. అధ్యక్షులు, చెరుకూరి కోటయ్యగారు ఘంటసాలు: చెంగపల్లి రాధాకృష్ణమూర్తిగారు యర్రంవారిపాలెం యర్రం రాఘవరెడ్డి వంకాయలపాడు. కాను నాగేశ్వరరావుగారు సుబ్బారెడ్డి పాలెం భవనం కోటిరెడ్డి.

బ్రాహ్మణక్రొత్తపల్లిలో శ్రీ కొల్లమారి కృష్ణగారి అధ్యక్షతను ప్రమాణాన్ని స్వీకరించారు.

జమ్ములపాలెం: అధ్యక్షులు బెండపూడి నారాయణగారు యం. మాచేశ్వరావు, గండం సుబ్బారావు గారలుపన్యసించారు.

ప్రత్తిపాడు: కిసాన్ కాంగ్రెసు యాజమాన్య ప. బి. నాయుడు, కె. వీరాజులు మాట్లాడారు.

యింకా పల్లె పల్లెన జరిగినట్లు వార్తలువచ్చాయి. స్థలాభావంచేత వేయలేదు.

## జలంత్రా ఎస్టేటు రైతుమహాసభ

పిఠాపురంజిల్లా కిసాన్‌కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొర్ల హరికృష్ణగారి అధ్యక్షతను సోంపేటలో జలంత్రా ఎస్టేటు రైతుకాంగ్రెస్ మహాసభ జరిగింది. సంఘానికి, మల్లి బైరాగి, సింధిరి రామస్వామిగార్లను అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకొనబడిరి.

ఎస్టేటులో పంటలు పూర్తిగ పోయినందున రిమిషన్ యిప్పించాలనియు, దీర్ఘవాయిదాలపై తీర్వకొనే టట్లుగ తక్కావీఋణాలు యిప్పించాలనియు. పాడిగాం ప్రాజెక్టు, నిర్మాణమును గోవిందసాగర మరామత్తు వెంటనేచేయించాలనియు తీర్మానించిరి.

## మంగాం నెల్లూరుచెరువు గొడవ

వెంకటగిరివారి గుంటచెక్కులు.

మంగా నెల్లూరు కాళహస్తితాలూకాలోని వెంకటగిరి సంస్థానానికి చెందినగ్రామం. పెద్ద చేరీజామీను ఆయకట్టుగల పెద్దచెరువు, ఆ చెరువుకు తరముల చెంబటి రిపేరుచేసిన పాపాన పోలేదు. అందుపై రైతులు చిత్తూరుకలెక్టరువద్దకు మద్రాసు ఎస్టేటు ల్యాండుయాక్టుక్రింద చెరువు రిపేరుకుగాను పిటీషన్ దాఖలుచేసినారు. దివానువారు రిపేర్ల అక్కరలేదని వాదించినారు. కడపట అప్పటిచిత్తూరు కలెక్టరు వెస్టులేను దొరగారు, రైతుల అడ్వొకేటుగా పనిచేయుచుండిన శ్రీ పి. వి. సుందరవరదులగారితోనున్నా, ఎస్టేటుదివాన్ పేష్కారు యింజనీరు వగైరాంతోనున్నా చెరువును స్వయముగా తనిఖీచేసినారు. అందుపై వారు చెరువును రిపేరుచేయవలసినదిగ ఆవశ్యకమనితీర్మానించినారు. ఎస్టేటువారు ఒక సంవత్సరము వ్యవధి కోరగా 1943 సెప్టెంబరు లో పుగ రిపేర్లు పూర్తి గావించవలయునని వుత్తరువు గావించినారు. ఎస్టేటువారు యీ వ్యవధిని అవకాశముగాగొని కలెక్టరు ఉత్తరువుపై రెవిన్యూబోర్డుకు అప్పీలుచేశారు. అప్పీలుగూడ రైతులకే అనుకూలమైనది. తర్వాత చెరువురిపేర్లు పూర్తి చేయుటకు రెండుమూర్లుగా రెండుసంవత్సరములవ్యవధిని రాజాగారు తీసుకొన్నను చెరువులోమాత్రము ప్రేలు పెట్టలేదు. తరువాత రైతులు జిల్లాకలెక్టరువారికి యీ పరిస్థితులను తెలుపుచూ 1942 వ సంవత్సరములో అమలులోనికి తెబడిన మద్రాసు యిరిగేషన్ యిం ప్రూవ్మెంట్సుయాక్టుక్రింద చెరువురిపేర్లను గవర్నమెంటు పి. డబ్ల్యు. డి. వారిద్వారా జరిపించి అప్పులను రాజాగారివల్ల వసూలుచేసుకోవలసినదిగా దరఖాస్తు పెట్టినారు. చిత్తూరుజిల్లా కలెక్టరు శ్రీ కరంతుల్లాగారు గతచరిత్రను సాంతముగా పరిశీలించి, రాజాగారికింకను కాలవ్యవధినొసంగుటలో ప్రయోజనముండ బోదనియు, చెరువురిపేర్లు గవర్నమెంటువారే చేయుటయుక్తమనియు నిర్ణయించి గవర్నమెంటు పి. డబ్ల్యు. డి. వారు పనులు పూర్తి గావించవలసినదిగా గతవారము ఉత్తరువుగావించి మదనపల్లి సబ్‌డివిజనల్ ఆఫీసరువారిని కార్యనిర్వహణాధ్యము నియోగించిరి.

చిత్తూరు అడ్వొకేటు, జమీన్‌రైతువిద్యయు నగు శ్రీ పి. వి. సుందరవరదులుగారు రైతుల పక్షమున మొదటినుండి తుదివరకు పనిచేశారు.

(స్వకీయ విలేఖరి)

## కమ్యూనిస్టు రైతుసంఘంనుండి 30 మంది నాగూరుగ్రామ రైతులు రాజీనామా.

మేము మొదటినుండి కాంగ్రెసు వాదులుగ వుంటూవచ్చాము. యీమధ్య మమ్ముల యీ రైతు సంఘముకూడ కాంగ్రెసుకు సంబంధించినదేనని మమ్ముల మోసపుచ్చి కమ్యూనిస్టుల ఆధీనములో నున్న రైతుసంఘములో చేర్పించినారు. యిప్పటికి కమ్యూనిస్టులు ప్రభుత్వంతో సహకరిస్తూ కాంగ్రెసుకు ద్రోహంచేస్తున్నారని తెలిసి ఆ రైతుసంఘమునకు రాజీనామా యిస్తున్నామని వ్రాసిరి.

రేపల్లె తాలూకా కిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు. కష్టకాలంలో కిసాన్ కాంగ్రెస్ నిర్మాణానికి పాటుబడ్డ జాతీయువాది మెటూరి ఆంజినీలుగారి అకాలమరణమునకు తాలూకా రైతాంగమంతటి తరఫున సానుభూతి తెలియచేస్తూ వారి కుటుంబమునకు శాంతి కలుగుకొరకు.

పెనిగళ్ల సుబ్బయ్య, (అధ్యక్షులు)
రేపల్లె తాలూకా కిసాన్ కాంగ్రెసు


బకెట్లు కపిల ★

అమ్మతాను

బకెటు 1.కి 3 గ్యాలన్లు పడుతుంది.
మంచి అర్డరులో నున్నది.

అత్తిపల్లి అబ్బారెడ్డి,
అబ్బరెడ్డిపాలెం.

మూలవ్యాధి

మూలవ్యాధి, భగందరాలు, బాటీలు, ఆపరేషన్ లేకనే కుదర్చబడును. కొద్దిరోజులు మాత్రమే యిక్కడనుందును.

—ధనంజయనాయుడు,
కిలరంవారివీధి - నెల్లూరు.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్స్
ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. చేసివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.




బీటా - కాఫిన్ అన్ని తలనొప్పులకు, జ్వరానికి
నమ్మకంగా పనిచేస్తుంది
3 బిళ్లల పొట్లం 1 అణా.
అన్నిచోట్ల దొరుకును.

తేది ఎపుడు చూడండి బాంబే టాకీస్‌వారి



కిస్మత్

హిందీ
★
అశోక్ కుమార్
ముంతాజ్, శాంతి

వినాయక లో


Edited, Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street Nellore.